కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
# పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక

కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :104 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, బుధవారం.05.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు టీడీపీకి మరో విజయాన్ని అందించాయి. గతంలో మూడుసార్లు విజయం సాధించిన టీడీపీ, ఈసారి కూడా రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఘన విజయం సాధించి, మొత్తం ఐదు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ విజయంతో రాష్ట్ర రాజకీయాల్లో టీడీపీ దూకుడు కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ హవా

గతంలో ఎప్పుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే, టీడీపీ తన ముద్ర వేసిన విషయాన్ని మరోసారి రుజువు చేసుకుంది. 2023లో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించగా, తాజాగా 2025లో మరో రెండు స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపొందారు.

ఓట్ల లెక్కింపు - విజయం

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఆలపాటి రాజేంద్రప్రసాద్ 82,320 ఓట్ల భారీ మెజారిటీ సాధించారు. ఆయన ఏడో రౌండ్‌కే అత్యధిక ఓట్లు సాధించి విజయం ఖరారు చేసుకున్నారు. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఆయన 51% ఓట్ల మద్దతును సంపాదించారు. 2023లో టీడీపీ విజయం సాధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ - వేపాడ చిరంజీవి, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ - కంచర్ల శ్రీకాంత్ , పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ - భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాల్లో టీడీపీ విజయ రహస్యం

యువత మద్దతు పెరగడం - గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీడీపీ వైపు మొగ్గు చూపారు.




నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం - టీడీపీ పాలనలో వచ్చిన అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచన ఓటర్లను ఆకర్షించాయి.

బీజేపీ-జనసేన-టీడీపీ కూటమి ప్రభావం - ఎన్డీయే కూటమి ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది.

జగన్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి - రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య, విద్యార్థులకు పథకాలు సరిగా అమలు కాకపోవడం ఓటింగ్‌పై ప్రభావం చూపించాయి.

ఎన్డీయే ఓటింగ్ శాతం పెరగడం - 2024 సాధారణ ఎన్నికలతో పోల్చితే ఈసారి ఎన్డీయే కూటమికి 10% ఓట్లు పెరిగాయి, అంటే పట్టభద్రులలో కూటమి పట్ల ఆసక్తి పెరిగిందని అర్థం. టీడీపీ తాత్కాలిక విజయం కాదని, ఓటర్ల మద్దతు పొడవుగా కొనసాగుతుందని తెలుస్తోంది. యువత, పట్టభద్రులు ఎన్డీయే కూటమిని ఆశాజనకంగా చూస్తున్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి మరింత బలమైన స్థానం ఏర్పడే అవకాశం ఉంది. 2023లో మూడు, 2025లో రెండు - మొత్తం ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు టీడీపీ ఖాతాలోకి వెళ్లడం పార్టీ కార్యకర్తలలో ఉత్సాహాన్ని పెంచింది.

## కొత్త రేషన్ కార్డుల జారీ

అమరావతి, పలనాడు జ్యోతి : రేషన్ కార్డును సర్టిఫికెట్‌లా ప్రజలు భావిస్తున్నారని, అందుకే రేషన్ కార్డు బదులు రైస్ కార్డుగా జారీ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శాసనసభకు వివరించారు. ఏపీలో ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను కేంద్రానికి తెలియచేశామని మనోహర్ స్పష్టం చేశారు. అర్హత ఆధారంగానే రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామని మంత్రి శాసనసభకు వివరించారు. శాసనసభలో తెల్ల రేషన్ కార్డులపై బీజేపీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు, టీడీపీ సభ్యుడు బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందించారు. ఈ-కేవైసీ నిర్వహణ కారణంగా బియ్యం కార్డులకు సంబంధించిన సేవలు నిలిపివేశామని అన్నారు. రేషన్ కార్డుల ఈ-కేవైసీ వివరాల కోసమే ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను కేంద్రానికి సమర్పించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1.94 కోట్ల రేషన్ కార్డులు ఉంటే 4.26 కోట్ల మందికి ఇందులో లబ్ధి కలుగుతోందని మంత్రి వివరించారు. సొంతవాహనం కాకుండా టాక్సీ కలిగిన వారికి కూడా రేషన్ కార్డు పొందేందుకు అర్హత ఉందని మంత్రి వెల్లడించారు. ఏదైనా కారణాల వలన రేషన్ కార్డులో సభ్యుల పేర్లు తొలగింపు విషయం ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్? వారి అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎవరైనా రేషన్ కార్డులలో పేర్ల తొలగించాలి అనుకుంటే జాయింట్ కలెక్టర్?కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంగా చెప్పారు. కాగా కొంత కాలంగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు




ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లలో మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించేందుకు ఆన్‌లైన్ పోర్టల్ సైతం తెరవనుంది. అదే విధంగా కొత్త రేషన్ కార్డులను సరికొత్త డిసైన్తో తీసుకొస్తోంది. క్రెడిట్ కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తైనట్లు మంత్రి నాదెండ్ల గతంలో చెప్పారు. ఫిబ్రవరిలోనే ఈ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండగా కొన్ని కారణాల వలన ఆలస్యమవుతూ వస్తోంది.

## వర్మకు షాకివ్వబోతున్న పవన్ ? జనసేనలోకి ఆ మాజీ ఎమ్మెల్యే..!

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో నిన్న మొన్నటివరకూ అంతగా చర్చల్లో ఉండని పిఠాపురం పేరు చెబితే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా గుర్తుపట్టే పరిస్థితి. దీనికి ఓ కారణం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయడం కాగా.. మరో కారణం టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి టికెట్ ఆశించిన వర్మను కాదని చంద్రబాబు ఇక్కడి నుంచి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. దీంతో పాటు వర్మకు కూటమి ప్రభుత్వంలో తొలి ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కానీ కూటమి గెలిచాక సీన్ రివర్స్ అయింది. వర్మకు దక్కుతుందని భావించిన ఎమ్మెల్సీ సీటు దక్కకపోగా.. టీడీపీతో జనసేన గ్యాప్ పెరుగుతూ పోయింది. ఇప్పుడు పిఠాపురంలో వర్మను పట్టించుకునే జనసేన నేతలే కరువయ్యారు. దీంతో వర్మలో కూడా అసంతృప్తి పెరిగిపోతోంది. పవన్ కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేయడంతో పాటు దగ్గరుండి గెలిపించిన తనను అటు జనసేన కానీ, ఇటు టీడీపీ కానీ పట్టించుకోకపోవడంతో వర్మ అసంతృప్తితో రగిలిపోతున్నారు. దీంతో ఈసారి ఎమ్మెల్సీ కోటాలో ఆయనకు కచ్చితంగా సీటు దక్కుతుందని అంతా భావించారు. కానీ అక్కడే పవన్ ఓ ఎత్తు వేశారు. ఇప్పటికే పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యేగా కాస్తో కూస్తో పట్టున్న వర్మకు ఎమ్మెల్సీ ఇస్తే నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పాటు అవుతుందని భావించి దూరంగా ఉంచుతున్న పవన్ కళ్యాణ్.. ఇప్పుడు మరోసారి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చేలోపే అదే నియోజకవర్గానికి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబును రంగంలోకి దింపారు. ఆయనతో తాజాగా భేటీ అయిన పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీలోకి



ఆహ్వానం పలికారు. దీంతో దొరబాబు త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోవడం ఖాయమైంది. ఇలా దొరబాబు ఎంట్రీతో పాటు ఆయనకు వీలైతే ఎమ్మెల్సీ పదవి కూడా ఇప్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని అంటున్నారు. అదే జరిగితే ఇక పిఠాపురంలో వర్మకు తలుపులు మూసుకుపోయినట్లే భావించాల్సి ఉంటుంది. దీంతో ఇప్పుడు వర్మ పరిస్థితి ఏంటన్న దానిపై పిఠాపురంలో చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో పవన్ కళ్యాణ్ చాకచక్యం, ముందుచూపుపైనా జనం చర్చించుకుంటున్నారట.

## అసెంబ్లీ హాలులో ఊసిన పాన్ మసాలాను స్వయంగా శుభ్రం చేసిన స్పీకర్

లక్నో :పలనాడు జ్యోతి: ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం ఆసక్తికరమైన ఉదంతం జరిగింది. అసెంబ్లీ హాలులో ఓ ఎమ్మెల్యే ఊసిన పాన్ మసాలాను స్పీకర్ సతీష్ మహానా సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. అనంతరం ఆయన సభలో చేసిన ఓ ప్రకటన ఇప్పుడు చర్చనీయాంశమైంది. సెషన్ ప్రారంభమైన వెంటనే స్పీకర్ సతీష్ మహానా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ ఉదయం విధాన సభ హాల్‌లో జరిగిన ఓ ఘటన గురించి మీకు చెప్పాలి. సభ్యుల్లో ఒకాయన పాన్ మసాలా నమిలి ఉమ్మేశారు. విషయం తెలియగానే నేనే స్వయంగా వెళ్లి అక్కడ శుభ్రం చేశా. ఆ ఎమ్మెల్యే ఎవరనేది ఆ వీడియోలో నేను చూశా. కానీ, నేను పేరు చెప్పి ఒక గౌరవ సభ్యుడి పరువు తీయాలని అనుకోవడం లేదు. తనంతటతానుగా ఆయన నా దగ్గరకు వచ్చి వివరణ ఇచ్చుకుంటే మంచిది. లేకుంటే నేనే పిలవాల్సి ఉంటుంది.



## చిరుత పిల్లలకు పాలు తాగించిన ప్రధాని మోదీ - వన్యప్రాణి సంరక్షణ కేంద్రం 'వంతారా' ప్రారంభం

గుజరాత్,పలనాడు జ్యోతి : గుజరాత్‌లోని జామ్‌నగర్ జిల్లాలో 3 వేల ఎకరాల్లో విస్తరించిన వంతారా వన్యప్రాణి సంరక్షణ, పునరావాస కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వన్యప్రాణులను ఆసక్తిగా తిలకించారు. రిలయన్స్ ఫౌండేషన్‌కు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద వన్యప్రాణి పునరావాస కేంద్రమైన వంతారాను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆసియా సింహాలు, తెల్ల సింహం, అరుదైన క్లౌడెడ్ చిరుత పిల్లలను ఆప్యాయంగా తాకిన ప్రధాని వాటికి పాలు తాగించారు. నియోనాటల్ కేర్ సెంటర్‌ను పరిశీలించారు. కీళ్లు, పాదాల నొప్పుల కోసం హైడ్రోథెరపీ కొలనుల్లో ఉపశమనం పొందుతున్న



ఏనుగులను, ప్రపంచంలోనే అతిపెద్ద ఏనుగుల ఆస్పత్రిని మోదీ సందర్శించారు. ప్రమాదాల నుంచి రెస్క్యూ చేసి సంరక్షణలో ఉన్న వివిధ రకాల చిలుకలను, అరుదైన పక్షులను మోదీ ఆసక్తిగా తిలకించారు. ఐసీయూలో ఉన్న చింపాంజీని, ప్రమాదంలో గాయాలపాలైన చిరుతకు శస్త్ర చికిత్స చేయడాన్ని మోదీ గమనించారు. ఖడ్గమృగం, జిరాఫీలతో పాటు వివిధ వన్యప్రాణులకు మోదీ ఆహారం అందించారు. మొసళ్లు, అరుదైన కొండ చిలువలను మోదీ పరిశీలించారు. ఒరంగుటాన్‌ను చంకన ఎత్తుకుని దానికి ఆహారం పెట్టారు మోదీ.

## నిరుద్యోగులకు శుభవార్త - ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తునకు వయోపరిమితి పెంపు

అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థుల వయోపరిమితిని ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం ఉన్న వయోపరిమితి కంటే యూనిఫామ్ ఉద్యోగాలకు రెండేళ్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లోపు



జరిగే నియామకాలకు ఈ పెంపు వర్తిస్తుందని పేర్కొంది.

## అనర్హత వేటు పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు. రీజనబుల్ టైమ్ అంటే ప్రస్తుత అసెంబ్లీ కాల పరిమితి ముగిసేంతవరకా? అని ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని




ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది.

## మార్చి లో డీఎస్సీ నోటిఫికేషన్:లోకేష్

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువత ఆశగా ఎదురు చూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ పై మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టతనిచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ డీఎస్సీ నోటిఫికేషన్‌ను మార్చి నెలలో విడుదల చేస్తామని ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం ఐదవ రోజు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు డీఎస్సీ నోటిఫికేషన్ గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు.

డీఎస్సీ ప్రక్రియకు అడ్డంకులు లేవు

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం ఉదయం ఐదవ రోజు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో డీఎస్సీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లో మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు.

వన్ మ్యాన్ కమిషన్

టీడీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయ భర్తీ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక ఇవ్వనుందని చెప్పారు. వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శించారు. టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని



మండలిలో మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు.

నిరుద్యోగులకు శుభవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఈ ప్రకటన ఊరట కలిగించే అంశంగా మారింది. గత కొన్నేళ్లుగా డీఎస్సీ నిర్వహించకపోవడంతో, వేలాది మంది అభ్యర్థులు తమ ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానుందని లోకేష్ ప్రకటన చేయడంతో అభ్యర్థుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ మార్చి నెలలో ఖచ్చితంగా విడుదలగత టీడీపీ హయాంలో 70% ఉపాధ్యాయ నియామకాలు జరిగాయివైసీపీ ప్రభుత్వం ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేదని విమర్శలువన్ మ్యాన్ కమిషన్ నివేదిక త్వరలోనే విడుదలఅభ్యర్థులకు డీఎస్సీపై త్వరలోనే పూర్తి సమాచారం.

## పోసాని కృష్ణమురళిని ఆదోని తరలించిన పోలీసులు

గుంటూరు :పలనాడు జ్యోతి: సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.05.03.2025

# ఎపి మండలిలో పెద్దలెవరో? మూడింటిపై పీటముడి

**టీడీపీ సొంతగూటిలోనే అలజడి**
**చాతుర్యం చూపనున్న చంద్రబాబు**
**మిత్ర లాభానికే తొలి ప్రాధాన్యం**
**జనసేన నుంచి నాగబాబుకు చాన్స్**
**బీజేపీ నుంచి ఎవరికి దక్కేనో?**
**మిగిలిన మూడు స్థానాల కోసం ఆందోళన**
**పిఠాపురం స్థానం.. వర్మకు దక్కేనా?**
**మరో రెండింటిలో మోపిదేవి, బాలినేని ఫిక్స్?**
**తెలుగు తమ్ముళ్లలో పెద్దల సభ హైరానా**



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ అసెంబ్లీ లాబీలోనూ..పార్టీ పెద్దల అంతర్గత మందిరాల్లో రహస్య మంతనాలతో ఆశావహులు తపించిపోతున్నారు. ఎమ్మెల్సీ వరంతోనే టీడీపీ నేత వర్మ పిఠాపురం అసెంబ్లీ సీటను పవన్ కళ్యాణ్ కోసం త్యాగం చేశారు. ఈ స్థితిలో ఎట్టి పరిస్థితిలోనూ వర్మకు ఎమ్మెల్సీ యోగం కల్పించాలని టీడీపీ అధినేత నిర్ణయానికి వచ్చారు. ఇక మూడు స్థానాల్లో ఒకటి వర్మకు ఇస్తే.. మిగిలిన రెండు స్థానాల కోసం తెలుగు తమ్ముళ్లు.. అటు లోకేష్ ను, ఇటు అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు.

జనసేన ఖుషీ.. ఖుషీ

ఎమ్మెల్యే కోటాలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అంగీకారం కుదిరింది. ఇంతకుముందే నాగబాబుకు మంత్రివర్గంలో బెర్త్ కన్ఫర్మ్ అయింది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఆయన మంత్రిగా ప్రమాణం చేయించాలని కూటమి పెద్దలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగినంతనే అభ్యర్థుల ఎంపిక ఊపందుకోగా.. అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో చంద్రబాబు, పవన్ సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో నాగబాబు అభ్యర్థిత్వం ఖరారు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మండలిలో జనసేన తరపున పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో పాటు కందుల దుర్గేష్ మంత్రి వర్గంలో ఉన్నారు. ఇక నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించడంతో మూడో మంత్రి పదవి కూడా జనసేనలో అదే సామాజిక వర్గానికి దక్కనుంది.

కమల ధీరుడెవరో?

బీజేపీకి ఒక ఎమ్మెల్సీ పదవి ఖాయం అనేది తెలుస్తోంది. ఈ సీటు ఎవరికి దక్కుతుందనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఒక్క పోస్ట్ కోసం గోదావరి జిల్లాల నేతలు, రాయలసీమ బీజేపీ సీనియర్లు పోటీలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. బీజేపీ పెద్దలు మాత్రం ఉత్తరాంధ్రకు, అదీ బీసీలకే ఈ పదవి ఇవ్వాలని అనుకుంటున్నట్టు సమాచారం. కాగా, రాయలసీమలోనూ పార్టీ బలోపేతం కావాలంటే.. ఈ ప్రాంత బీజేపీ నేతలకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని సీమ నేతలు పట్టుబడుతున్నారు. ఈ స్థితిలో బీజేపీకి దక్కే సీటు ఉత్తరాంధ్ర నేతలకా? రాయలసీమ వారికా? నడుమ కోస్తా లీడర్లకా? అనేది ఉత్కంఠగా మారింది.

టీడీపీలో అంతర్మథనం

ఈ అయిదు సీట్లల్లో మూడింటిలో ఒకటి ఫిఠాపురం వర్మకు దక్కితే.. మిగిలిన రెండు స్థానాల కోసం టీడీపీ ఆశావహుల జాబితా పెద్ద జాబితా ఉంది. ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారంతా ఎమ్మెల్సీ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులూ ఉన్నారు. చంద్రబాబు, లోకేష్ ను ప్రసన్నం చేసుకోడానికి ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కోసం వారి అనుచరులు ముమ్మర యత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఆశిస్తున్న పలువురు నేతలు అసెంబ్లీలో చక్కర్లు కొడుతున్నారు. మరో వైపు మాజీ మంత్రులు కేఎస్ జవహర్, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖకు చెందిన మహ్మద్ నజీర్ అసెంబ్లీలో దర్శనం ఇచ్చారు. దువ్వారపు రామారావుకు మళ్లీ అవకాశం కల్పించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరాలని విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మె ల్యేలు సోమవారం రాత్రి సమావేశమై నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వారంతా ఎమ్మెల్సీ కోసం పోటీపడుతున్నారు.

కృష్ణా జిల్లా నేతలకు కష్టకాలం..

టీడీపీకి మిగిలిన మూడు స్థానాల్లో పిఠాపురం వర్మకు కేటాయిస్తే.. మరో స్థానం కోసం మోపిదేవి వెంకట రమణ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన రాజ్యసభ్యకు రాజీనామా చేసి మరీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గట్టి షాక్ ఇచ్చారు. మళ్లీ రాజ్యసభకు వెళ్లేది లేదని ఇస్తే గిస్తే ఎమ్మెల్సీ ఇవ్వండని ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబుకు మొర పెట్టుకున్నారని సమాచారం. ఇక ప్రకాశం జిల్లా నేత బాలిరెడ్డి శ్రీనివాస రెడ్డి సైతం ఎమ్మెల్సీ సహా మంత్రి బెర్త్ కోసం పెద్ద యజ్ఞమే చేసినట్టు సమాచారం. ఆయన కోసమే ఓ ఎమ్మెల్సీ తన పదవిని త్యాగం చేశారని పొలిటికల్ కబుర్లు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే జరిగితే.. మిగిలిన రెండు సీట్లు%ో% వైసీపీ నుంచి వచ్చిన నేతలకు ప్రసాదిస్తే.. ఎమ్మెల్సీ సీటుపై గంపెడు ఆశలు పెట్టుకున్న టీడీపీ తమ్ముళ్లు మరో సారి త్యాగరాజుల పాత్ర పోషించక తప్పదు.

అంతర్గత కుమ్ములాటలే..

ఇటు బుద్ధ వెంకన్నకు, అటు దేవినేని ఉమకు ఎవరికి సీటు ఇచ్చినా.. కృష్ణాజిల్లా టీడీపీలో అంతర్గత కుమ్ములాట తారా స్థాయికి చేరటం ఖాయం. సీనియర్ నాయకుడు , మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రిని కాదని.. మాజీ ఎమ్మెల్సీకి పట్టం కడితే.. కృష్ణాజిల్లాలో టీడీపీకి మరో దెబ్బ ఖాయమని ఇప్పటికే ఇంటిలిజెన్స్ రిపోర్టులు పార్టీ అధినేతకు అందినట్టు సమాచారం. ఏది ఏమైనా రేపు ఢిల్లీలో బీజేపీ పెద్దలతో చర్చించిన మీదటే ఏపీ ఎమ్మెల్సీ సీట్లను టీడీపీ అధినేత ఖరారు చేస్తారు. రాజ్యసభ సీటును తాము త్యాగం చేస్తామని, అసెంబ్లీ ఎమ్మెల్సీ సీటును తమకు వదలాలని టీడీపీ ఛీఫ్ కోరే అవకాశం ఉంది. ఏది ఏమైనా.. కూటమిలో మిత్రులను ఓదార్చి సముదాయించగలిగే సత్తా ఉన్నా చంద్రబాబు నాయుడు తన సొంత గూటి పక్షులను ఏరీతిలో ఊరడిస్తారో? వేచి చూడాల్సిందే.

# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్

**సరిగ్గా ఓటు వేయలేని పట్టభద్రులు, ఉపాధ్యాయులు**
**బాక్సుల నుంచి పది శాతానికి పైగా చెల్లని ఓట్లు**
**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 27,671 చెల్లని ఓట్లు**
**కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 ఫెయిల్**
**నల్లగొండలో టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 492 వేస్ట్**




హైదరాబాద్, పలనాడు జ్యోతి : పెద్దల సభకు సభ్యులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం విద్యావంతులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవకాశం ఇచ్చింది. అందులో భాగంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలను ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డిగ్రీ పూర్తయిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే.. ఈమధ్య కాలంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి చెల్లని ఓట్లు అధికంగా కనిపించడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. వీళ్లు విద్యావంతులా? అని ముక్కు మీద వేళ్లు వేసుకుంటున్నారు. నిజంగా డిగ్రీ పాస్ అయ్యారా? అనే సందేహాలు చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. అలాగే.. కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 చెల్లని ఓట్లున్నాయి. నల్లగొండ–వరంగల్–మెదక్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లోనూ 492 ఓట్లు ఫెయిల్ అయ్యాయి. కొంతమంది ఉపాధ్యాయులు కూడా అవగాహన లోపంతో ఓటేసినట్టు తెలుస్తోంది.

సాధారణ ఓటింగ్ కంటే డిఫారెంట్..

శాసనసభ ఎన్నికల్లో ఈవీఎం వినియోగిస్తుంటారు. కాబట్టి పెద్ద సమస్య లేదు. మండలి ఎన్నికల్లో ఓటింగ్ వేయడం డిఫారెంట్. కౌంటింగ్ కేంద్రంలో ఉన్న పెన్ను తీసుకుని అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1, 2, 3 అంకెలు వేయాలి. ఒకవేళ రోమన్ అంకెలు వేసినా.. బ్యాలెట్‌పై ఏమైనా రాసినా ఆ ఓటు చెల్లదు. ఈ ఓటింగ్ ఎలా వేయాలనేదానిపై అభ్యర్థులు ఒకవైపు, అధికారులు మరోవైపు ప్రచారం చేస్తునే ఉన్నారు.

పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు..

ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో గెలుపు బాట పట్టాల్సిన అభ్యర్దుల లెక్కలు తారుమారుకావడంతో తలలు పట్టుకుంటున్నారు. దేశంలో ఎన్నికలను ఓ పండుగలా చూస్తారు. భవిష్యత్తు నిర్మాణానికి మంచి నాయకులను ఎన్నుకోవడం కీలకమని నమ్ముతారు. అందుకే ఊరూ వాడా అందరూ దండుగా కదిలొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారు. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని మరీ తమ హక్కు కాపాడుకుంటారు. తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేస్తుంటారు. అయితే.. నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారని చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లేట్ అవుతోందని సమాచారం. ఫలితాల్లో ఒక్కో ఓటు కీలకమైన నేపథ్యంలో ఏకంగా వేలకు వేలు ఓట్లు చెల్లనివిగా తేలడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చదువుకున్న వారు ఓటు సరిగ్గా వేయకపోవడం ఏంటి అసలు వీళ్లను ఏమనాలి అంటూ ఈ విషయంపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు.

తెలంగాణలో..

తెలంగాణలో కరీంనగర్–మెదక్–నిజామాబాద్– ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 3,55,159 ఓట్లకు గాను 2,50,106 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1,62,561 మంది పురుషులు కాగా, 87544మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇప్పటి వరకు సుమారు 27,671 చెల్లని ఓట్లను అధికారులు గుర్తించారు.

ఆంధ్రప్రదేశ్‌లో..

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్ స్థానంలోనూ మొత్తం 2,41,774 ఓట్లు పోలయ్యాయి. వాటిలో మొత్తం 26,909 ఓట్లు చెల్లలేదు. ఉభయ గోదావరి జిల్లాల స్థానంలో మొత్తం 2,18,902 ఓట్లు పోలవ్వగా వాటిలో 31, 202 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

# పరిశ్రమ ప్రేక్షకుడిగా ఉండకూడదు : మోడీ

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: ప్రధాని మోడీ మంగళవారం పోస్ట్ బడ్జెట్ వెబినార్‌లో ఎంఎస్ఎంఇ రంగంపై మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ..'ఈరోజు ప్రపంచానికి విశ్వసనీయ భాగస్వామి కావాలి. పరిశ్రమ కేవలం ప్రేక్షకుడిగా ఉండకూడదు. ప్రపంచ సరఫరా గొలుసులో అవకాశాలను వెతకాలి. ఈరోజు భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్‌గా మారింది. కష్టకాలంలోనూ దేశం తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది' అని అన్నారు. అలాగే చిన్న మధ్యతరహా పరిశ్రమల్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. 14 రంగాల్లో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకం 1.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి వల్ల 13 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తికి పెంచింది అని గుర్తు చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రగతిశీల విధానాలను అమలు చేసే రాష్ట్రాలకే పెట్టుబడిదారులు ప్రాధాన్యత ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది వేసిందని అన్నారు.

# మందుల ధరల పెరుగుదల.. సుప్రీంకోర్టు ఘాటైన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు.

వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి.

ఆ క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# నేరాలు నిల్, జనం ఫుల్.. మహాకుంభ్ రికార్డిది



లక్నో,పలనాడు జ్యోతి : ప్రయాగరాజ్ లో 45 రోజుల పాటు జరిగిన మహాకుంభ్‌మేళా లో ఒక్క నేరం కానీ, ఈవ్ టీజింగ్ వంటివి కానీ చోటుచేసుకోలేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఇటీవలే ఘనంగా ముగిసిన మహాకుంభ్‌మేళా–2025 అంశాన్ని ముఖ్యమంత్రి మంగళవారంనాడు అసెంబ్లీలో ప్రస్తావించారు. '45 రోజులపాటు జరిగిన మహాకుంభ్‌కు దేశ, విదేశాల నుంచి 66 కోట్ల మంది హాజరయ్యారు. వీరిలో సగం మంది మహిళలే ఉన్నారు. అయినా ఒక్క వేధింపు ఘటన కానీ, దొంగతనం, అపహరణ, హత్యా ఘటన చేటుచేసుకోలేదు. అంచనాలకు మించి ప్రజలు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు చేశారు. అద్భుతమైన అనుభూతితో తిరిగి వెళ్లారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌ను అంతర్జాతీయ మీడియా సైతం ప్రశంసలతో ముంచెత్తింది" అని సీఎం చెప్పారు. కోట్లాది మందితో ఇంతపెద్ద ఈవెంట్ నిర్వహించడం ద్వారా ఇటు రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాన్ని, అటు దేశం సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పగలిగామని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తప్పుడు సమాచారం ప్రచారం చేసేందుకు జరిగిన ప్రయత్నాలను దేశ ప్రజల విశ్వాసం వమ్ము చేసిందని చెప్పారు. మహాకుంభ్ 'మహా' విజయాన్ని సనాతన ధర్మం సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు.

# వీసీల రాజీనామా అంశం - మండలిలో లోకేశ్ వర్సెస్ బొత్స



అమరావతి, పలనాడు జ్యోతి : యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల రాజీనామాల వ్యవహారంపై శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ సాగింది. వీసీలను బలవంతంగా రాజీనామా చేయించారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు. వీసీలను బెదిరించినట్లు ఎవరూ చెప్పలేదన్నారు. ఇందుకు ఆధారాలు లేనందున వెంటనే ప్రివిలైజ్ మోషన్‌ను తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను మంత్రి కోరారు. అదేవిధంగా వైస్ ఛాన్స?లర్ల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిని బెదిరించామనేది అవాస్తవమని చెప్పారు. విద్యాశాఖపై ఎంతసేపైనా చర్చించేందుకు తాము సిద్ధమన్నారు. వైఎస్సార్సీపీ నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని వ్యంగాస్త్రాలు సంధించారు. వారి రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోనూ పలు యూనివర్సిటీల వైస్ ఛాన్స?లర్లు రిజైన్? చేశారని గుర్తు చేశారు. రిజైన్ చేసిన ఒక ఉపకులపతి రాజారెడ్డి చెల్లెలి కోడలని చెప్పారు. మరో వీసీ ప్రసాద్‌రెడ్డి వైఎస్సార్సీపీ కార్యకర్తని, జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేశారని ఆరోపించారు. ఆయనకు ఏ అర్హతతో ఉపకులపతిగా అవకాశం కల్పించారని నిలదీశారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వైస్ ఛాన్సర్లదని వ్యాఖ్యానించారు. గతంలో ఎప్పుడూ జరగని రీతిలో పారదర్శకంగా వీసీలను నియమించామని స్పష్టం చేశారు. మళ్లీ కలగజేసుకున్న బొత్స సత్యనారాయణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ విషయంపై ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్ లేఖల్లో బెదిరించినట్లు ఎక్కడా లేదని ప్రివిలైజ్ మోషన్‌కు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో శాసనమండలిలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే మండలి ఛైర్మన్ సభను పదినిమిషాల పాటు వాయిదా వేశారు. ఆ తర్వాత మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు పోడియం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో శాసనమండలిని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

# రుషికొండ బీచ్ పరిశుభ్రతపై సర్కారు చర్యలు



విశాఖ :పలనాడు జ్యోతి: రుషికొండ బీచ్ పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ హోదా కొనసాగేలా చర్యలు వేగవంతం చేసింది. బీచ్‌పై అభ్యంతరాలు వచ్చిన అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రుషికొండ బీచ్ వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. బీచ్ పరిశుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు రద్దుకు బాధ్యులుగా ఇద్దరు అధికారులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. విశాఖ జిల్లా పర్యటక శాఖ అధికారి జ్ఞానవేణిని బదిలీ చేసిన ప్రభుత్వం, తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశించింది. ఆమె స్థానంలో జి.దాసును నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది.

# కొప్పర్తిలోనే ఎంఎస్ఎంఇ పార్క్!

పలనాడు జ్యోతి: కడప ప్రతినిధిఎట్టకేలకు కొప్పర్తి పారిశ్రామికవాడలోనే ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుకు ముందుకు కదిలింది. ఇటీవల కొప్పర్తి ఎంఎస్ఎంఇ పార్కు పూర్వాపరాలను పరిశీలిస్తే 2023 డిసెంబర్ 20న అప్పటి వైసిపి సర్కారు జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామి కవాడలోని 20 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు జిఒ ఎంఎస్ నెంబర్ 129 జారీ చేసింది. అనంతరం ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంది.

# ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలి



కోవూరు (పలనాడు జ్యోతి) మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న లక్ష్యాన్ని సాధించడంలో మైక్రో , స్మాల్ , అండ్ మీడియం ఎంటర్ప్రైసెస్ ( ఎం ఎస్ ఎం ఈ ) మంత్రిత్వ శాఖ క్రియాశీలకంగా పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఎంఎస్ఎంఈల స్థాపనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో ఇఫ్కో కిసాన్ సెజ్, ఏపీఐఐసీ భూములతో పాటు కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు అందుబాటులో వున్నాయన్నారు. ప్రభుత్వ చొరవ చూపి ఎంఎస్ఎంఇ కింద ప్రోత్సాహకాలు అందిస్తే స్థానికంగా పరిశ్రమలు స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందికై ఎం ఎస్ ఎం ఈ ల స్థాపనకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ఓరియంటేషన్ శిక్షణ అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అటు రాయలసీమ జిల్లాలు మొదలు యిటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల వరకు రైతులు వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించుకునేందుకై మెగా అగ్రికల్చర్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాలోని సముద్రతీర ప్రాంతంలో యిసుక మేట కారణంగా మత్స్యకారులు సముద్రంలోనికి పడవలు తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని తీరప్రాంతమంతా డెడ్జింగ్ చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో కోవూరు నియోజకవర్గ పరిధిలోని సముద్రతీర ప్రాంతంలో మిని జెట్టీల నిర్మాణం చేపట్టి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రశ్నకు ఎం ఎస్ ఎమ్ ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు సమాధానమిస్తూ ప్రతి జిల్లాలలో ముగ్గురు ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్స్ ను నియమించి ఎం ఎస్ ఎం ఇ స్థాపన పట్ల ఆసక్తి చూపే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పాలసీలు సంబంధించి అవసరమైన సమాచారం అందిస్తామన్నారు.

# గ్రామశక్తి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలంలోని ముదివర్తి గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకుని గ్రామస్తుల ఆహ్వానంతో ఆలయానికి చేరుకుని అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి వై సి పి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోడూరు వెంకట సుబ్బారెడ్డి జిల్లా పార్టీ రైతు విభాగం అధ్యక్షులు పూండ్ల అచ్యుత రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి కోవూరు నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ కోడూరు లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపీపీకాయల సౌందర్య కాయలరఘు మరియు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ



విడవలూరు ( పలనాడు జ్యోతి) మార్చి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, వావిళ్ళ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయడంజరిగిందని ప్రధానోపాధ్యాయులు వై. చెంచురామయ్య తెలియజేసారు.

# సర్వేను వేగవంతం చేయాలి

పలనాడు జ్యోతి: ఆలమూరు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదేశించిన వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడివో, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఐ.రాజు సచివాలయ అధికారులకు ఆదేశించారు. మండలంలోని చింతలూరులో జరుగుతున్న సర్వేను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పరిశ్రమలు, హౌస్ హెూల్డ్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ప్రతి యాప్ ను అనునిత్యం సిబ్బంది అప్డేట్ చేస్తున్నారన్నారు. అలాగే గ్రామాల వారిగా జరగాల్సిన సర్వే త్వరితన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలను వివరించారు. అలాగే ప్రతి గ్రామ పరిధిలోని గహాలతో పాటు, పరిశ్రమల స్థితి గతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులు జరుగుతున్నాయన్నారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలు అభివృద్ధి చెందితే



పంచాయితీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయంభూ లింగేశ్వర స్వామికి పూజలు



విడవలూరు( పలనాడు జ్యోతి ) మార్చి 3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం ఎలగాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సమేత స్వయంభూ లింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించినారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం పూల అలంకరణతో స్వామి వారికి అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరణ అలంకరించడంలో భక్తులకు దర్శనం దర్శించుకుని వాళ్ళ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తుల కు అన్నదానం చేసినారు ఈ కార్యక్రమం లో వావిళ్ళ చెందిన నిమ్మల మల్లికార్జున గౌడ్- సరస్వతమ్మ నిమ్మల హేమంత్ కుమార్- విజయలక్ష్మి - వేదాంత కుమార్ కేతన్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# వర్క్ ఫ్రం హెూం సర్వే పూర్తి చేయాలి ఎంపిడిఓ బి కృష్ణమోహన్



అల్లవరం మండలం బోడసకుర్రు 04.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తున్న వర్క్ ఫ్రం హెూం సర్వే మండలంలో త్వరితగతిన చేపట్టాలని ఈ నెల 8 వ తేదీ నాటికి 100% పూర్తి చేయాలని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది ని ఆదేశించారు ఈ రోజు ఉదయం నుండి గోపాయ లంక, అల్లవరం, బోడసకుర్రు తదితర గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు 35441 మంది పౌరుల వివరాలు నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటికి 3713 మంది వివరాలు సర్వే ద్వారా యాప్ లో నమోదు చేయగా బ్యాలన్స్ సర్వే పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది బాబ్జీ, షమ్మి, లో వ రాజు అర్జున్ పాల్గొన్నారు

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి



పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఎలుకలను సమర్థవంతంగా నివారించుటకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అయినటువంటి సాగు పద్ధతులు, యాంత్రిక పద్ధతులు, జీవ నియంత్రణ పద్ధతులు, మరియు రసాయనిక పద్ధతులు పాటించాలి అని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును 100% శాతం రాయితీపై సరఫరా చేయుచున్నది. అదేవిధంగా విషపు ఎర తయారీ విధానాన్ని కూడా రైతులకు తెలియజేశారు. 1 హెక్టారుకు బ్రోమోడయోలిన్ 10 గ్రాముల చొప్పున 100 గ్రాముల విషపు ఎర తయారీకి, 2 గ్రాముల బ్రోమోడయోలిన్ మందును, 96 గ్రాముల నూకలు 2 గ్రాముల నూనె కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున విషపు ఎరను పొట్లాలు కట్టి బొరియల్లో వేయాలి. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సామూహికంగా చేపట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు షేక్ దస్తగిర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయం ప్రక్కన నివాసం ఉంటుంటున్ననిరుపేద కోటేశ్వరి,వెంకటేశ్వర్లు కుటుంబానికి వంటపాత్రలు వితరణ



కావలి పల నా డు జ్యోతి: ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన గృహము పూర్తిగా దగ్ధమై,కట్టుబట్టలతో నిరాశ్రులైనారు ప్రార్థించే పెదవులకన్న. సహాయం చేసే చేతులు మిన్న ఈ నేపథ్యంలో... రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు విషయంతెలుసుకొని, వారి దాతృత్వముతో స్వర్గీయ రత్నమ్మపేరు మీద..కోటేశ్వరి కుటుంబము నకు, బియ్యం,నిత్యావసర వస్తువులు, వంటపాత్రలు, అందచేయడంజరిగింది. ఊహించని విపత్కర పరిస్థితిలోఆ కుటుంబం రోదిస్తుంది, ఆకుటుంబంను మానవతాదృక్పధంతో ఆదుకోవలసినఅవసరం ఉంది. .రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్ రావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్. బాష, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, విశ్రాంత ఉపతాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర హ్యాపీ సేవా సంస్థ ఘనిబాష హాజరై ఆ కుటుంబమును, ఓదార్చి, పరామర్శించి, మనోధైర్యమును కల్పించడం జరిగింది.

# మిరప పంటను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలం నారాయణ పురం గ్రామం లో మిరప పంటలను ఉద్యాన అధికారి యం సుధమయే సందర్శించి నపుడు నల్ల తామర పురుగు నల్లి నీ గమనించారు. ఎక్కువగా రసాయన ఎరువులు పిచికారీ చేయడం వలన వీటి ఉధృతి ఎక్కువ అవుతుంది . నల్లి పురుగులు పూత మరియా కాయ ఏర్పడే దశలో తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. అయితే, తామర పురుగులు మాత్రం మొక్క ఎదిగే దశలో నష్టం కలిగిస్తాయి. మిరపలో 'లీఫ్ కర్ల్ వైరస్' వ్యాప్తికి వాహకాలు గా ఉంటాయి. ఈ పురుగులను తొలి దశలోనే నియంత్రించకపోతే పంట మొత్తం నాశనం అవుతుంది. నల్ల తామర పురుగులు ఎటువంటి మందులు కి తగవు. వాటి నియంత్రణకు వేపనూనె లేదా కానుగ నూనె పిచికారీ చేయాలి. లీటర్ నీటికి అజాడిరాక్టిన్ 10000 పి పి ఎం ను 3 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలి.నీలం మరియు పసుపు జిగురు అట్టలు ఎకరాకు 15 నుండి 25 అట్టలు అమర్చడం వలన తెల్లదోమ మరియు తామర పురుగు యొక్క ఉధృతిని తగ్గిస్తాయి. తామర పురుగు (పై ముడత) నివారణకు లీటర్ నీటి కి థయామెథాక్సామ్ 25 % డబ్ల్యూ జి 0.5 మి. లీ లేదా ఫిప్రోనిల్ 1.5-2 గ్రా లేదా స్పినోసాడ్ 0.3 లేదా అసెటామాప్రిడ్ 0.2 - 0.3 మి. లీ మార్చి మార్చి పిచికారి చేయాలి. నల్లి (కింద ముడత) నివారణ కు హెక్సిథియాజోక్స్ 5.45% ఈ సి 0.8-1 మి.లి లేదా ప్రోపర్ గైట్ 57% ఈ సి 3 మి.లి లేదా స్పైరొమేసిఫిన్ లేదా టోల్ఫిన్ పైరాడ్ 0.3 మి . లీ లేదా ఫెన్‌ప్రోపాత్రిన్ 30% ఈ సి 0.5 మి.లీ లేదా ప్రోపర్ గైట్ 2 మి .లీ మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి అని తెలిపారు.

# లైన్ మాన్ దినోత్సవం - దగదర్తి సెక్షన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ



కావలి (పలనాడు జ్యోతి) మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి సెక్షన్ కార్యాలయంలో మార్చి 4 న లైన్ మాన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యుత్ సేవల నిరంతర కొనసాగింపులో లైన్ మెన్ లు పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ఇంజనీర్ దగదర్తి షైక్ దస్తగిరి, డిప్యూటీ ఇ ఇ /ఓ ఎస్ డి /అల్లూరు, ఏ ఈ / ఓ/అల్లూరు టౌన్, అసిస్టెంట్ ఇంజనీర్/ఓ /అల్లూరు రూరల్స్, అసిస్టెంట్ ఇంజనీర్/ఓ /బోగోల్, మరియు జె ఇ / ఓ ఎస్ డి /అల్లూరు హాజరయ్యారు ఈ సందర్భంగా అధికారులు లైన్ మెన్‌ల కృషిని ప్రశంసిస్తూ, వారి సేవల వల్ల సామాజిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిందని పేర్కొన్నారు. కష్టతరమైన పరిస్థితుల్లో పనిచేస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందిస్తున్నందుకు లైన్ మెన్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, సేవాభావంతో విధులు నిర్వర్తిస్తున్న లైన్ మెన్‌లకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూ ప్రతి స్టాఫ్‌కి దగదర్తి ఏఈ కటింగ్ ప్లైయిర్లు మరియు టెస్టర్లు అందించి ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి కార్యాలయం ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడిని ఈ క్రింది విధంగా సహకరించవలసిందిగా కోరుతోంది... దయచేసి మీరు మెరుగైన ఆంధ్రప్రదేశ్ మరియు భవిష్యత్తు తరాల కోసం ఈ క్రింది మార్గదర్శకాలను పాటిస్తారని కోరుకుంటున్నాను



నెల్లూరు( పలనాడు జ్యోతి ) మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ పౌరులందరికీ చాలా వినయపూర్వకమైన విన్నపం. ఈ సందేశాన్ని కనీసం ఐదుగురికి చెప్పండి మరియు దానిని ఐదుగురికి ఫోన్ ద్వారా పంపమని మరియు గొలుసును కొనసాగించమని వారిని అడగండి

1 రోడ్లు/వీధుల్లో చెత్త వేయకండిలి

2 రోడ్లు మరియు గోడలపై ఉమ్మివేయవద్దులి

3 గోడలు మరియు కరెన్సీ నోట్లపై వ్రాయవద్దులి

4 పెద్దలను మరియు ఇతరులను దుర్భాషలాడకండి మరియు అవమానించకండిలి

5 నీరు మరియు విద్యుత్ ఆదాలి

6 కొన్ని చెట్లను నాటండిలి

7 ట్రాఫిక్ నియమాలను పాటించండిలి

8 మీ తల్లిదండ్రులు మరియు తాత తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోండి, వారి ఆశీర్వాదాలు తీసుకోండి మరియు ఎల్లప్పుడూ వారిని గౌరవించండిలి

9 స్త్రీలను గౌరవించండిలి

10 అంబులెన్స్‌కి దారి ఇవ్వండిలి

11 మనల్ని మనం మార్చుకోవాలి తప్ప దేశం కాదు. ఒక్కసారి మనల్ని మనం మార్చుకుంటే దేశం ఆటోమేటిక్‌గా మారిపోతుందిలి

12 మన పిల్లలు సురక్షితంగా మరియు పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలని మనము కోరుకుంటే, మీ దైనందిన జీవితంలో వీటిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయండి.

13 దేశాన్ని ఏ నాయకుడూ మార్చలేడు, మనల్ని మనం మార్చుకోవడం ద్వారా మన ప్రియమైన ఆంధ్రప్రదేశ్ ని మార్చగలిగేది మీరు / నేను దయచేసి ఈ ముఖ్యమైన సందేశాన్ని ప్రతి ఒక్క స్నేహితుడికి మరియు లిగ్రూప్‌లకు ఫార్వార్డ్ చేయండి, తద్వారా ఇది ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పౌరుడికి చేరుతుంది.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితం..

పలనాడు జ్యోతి: ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : టిడిపి కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం చెంపపెట్టులాంటిదని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. విశాఖలోని వైసిపి కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఉత్తరాంధ్రపై చూపుతున్న వివక్షకు నిరసనగా ఉపాధ్యాయులు గట్టి షాకిచ్చారని తెలిపారు. హామీలను అమలు చేయకుండా వేధిస్తున్న ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తిరస్కరించారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి రఘువర్మ ఘోర పరాజయం తర్వాత ఉత్తరాంధ్రకు చెందిన టిడిపి నాయకులు మాట మార్చారని, గెలిచిన పిఆర్‌టియు అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు తమ అభ్యర్థే అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. రఘువర్మను గెలిపించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమావేశాలు నిర్వహించారని, రఘువర్మకు టిడిపి శ్రేణులు ఓటు వేయాలని ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు లాంటి సీనియర్ నాయకులు బహిరంగంగానే పిలుపునిచ్చారని తెలిపారు. రఘువర్మను గెలిపించాలని టిడిపి నాయకుల పేరుతో పత్రికా ప్రకటనలు కూడా వచ్చాయని గుర్తు చేశారు. జనసేన పార్టీ సైతం తన అధికారిక ఖాతాలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రఘువర్మను గెలిపించాలని కోరారని వివరించారు. శ్రీనివాసులు నాయుడుకు మద్దతు ఇచ్చినట్టు టిడిపి కూటమి నాయకులు ఒక్క ఆధారమైనా చూపించగలరా? అని ప్రశ్నించారు.

# పేరాబత్తుల గెలుపు ప్రజా విజయం.. ఎమ్మెల్యే వేగుళ్ళ..



మండపేట మార్చి 4 పలనాడు జ్యోతి ప్రతినిధి విజయానికి కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీచేసిన పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలుపొందటం ముమ్మాటికి ఇది ప్రజా విజయమేనని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఎ.పి అసెంబ్లి సమావేశాలలో ఉన్న ఆయన అమరావతి నుండి మీడియాతో ఫోన్లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం పేరాబత్తుల గెలుపు అని అన్నారు. పట్టభద్రుల నమ్మకాన్ని పేరాబత్తుల నిలబెట్టుకుంటారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పనిచేస్తారన్నారు. పేరాబత్తుల గెలుపునకు కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

# మురుగు నీటి తో ప్రజలు ఇక్కట్లు



కోవూరు (పలనాడు జ్యోతి )మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం పడుగుపాడు గ్రామం లో పీటర్ కెనాల్ కాలువ మురుగు నీరు గత ఆరు రోజులు గా పారుదల లేక మురుగు నీరు ఇళ్ల లోనికి చేరి స్థానిక ప్రజలు ఇబ్బంది లు పడినారు. ఈ విషయాన్నీ మా పడుగుపాడు ఇంచార్జి జెట్టి మదన్ మోహన్ రెడ్డి దృష్టి కీ తీసుకెళ్లగా, అలాగే పడుగుపాడు ఈ ఓ హజరత్ దృష్టి కీ, దారపునేని శ్రీనివాసులు నాయుడు టీడీపీ నాయకులు దృష్టి కీ తెలుపగా వారు వెంటనే స్పందించి ట్రాక్ అవతలి వైపుజె సీ బి పెట్టి గోడ ను తొలగించి సుమారు ఆరు రోజులు గా పారిశుధ్య కార్మికులు చేత కాలువ ను శుభ్రం చేయించి మురుగు నీరు పోయే విధంగా చేసినారు. ఈరోజు మోటార్ ను పెట్టి తూము లోనికి పైప్ ను పెట్టి నీటి ని తోడి వేస్తున్నారు. పై కార్యక్రమం లో స్థానిక టీడీపీ నాయకులు షైక్ జమీర్ మైనారిటీ నాయకులు, పాలూరి బాలకృష్ణ టీడీపీ నాయకులు,మారేం శ్రీనివాసులు టీడీపీ నాయకులు. పచ్చా రాము టీడీపీ నాయకులు చేజర్ల విజయ్ టీడీపీ నాయకులు. మరియు గత ఆరు రోజులు గా దగ్గర ఉండి పని చేయిస్తున్న శానిటేషన్ మేస్త్రి మహేంద్ర పారిశుధ్య కార్మికులు మరియు ఈ ఓ పాల్గొన్నారు

# ఉద్యోగాలను రెగ్యులైజ్ చేయాలి




పలనాడు జ్యోతి మార్చి 4: ముమ్మిడివరం మండల విద్యాశాఖ వారి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న కంప్యూటర్ మిస్ కోఆర్డినేటర్లు, మండల స్థాయి అకౌంట్ ని, సిఆర్ఎంటిలో ఐఈఆర్టీలుపార్ట్ టైం ఇన్స్ట్రక్షన్, ఎంఆర్సి అసిస్టెంట్లు, కలసి తమ ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని,ఎంటీఎస్ మినిమమ్ స్కేల్, వర్తించే విధంగా జీవో నెంబర్- 2 రద్దు చేయాలని,భోజన విరామం సమయంలో కార్యక్రమాలను ఎదుట శాంతియుతంగా నిరసన తెలియజేయడం జరిగింది.. ఇందులో సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది..

# రైతులు పంట నమోదు చేయించుకోవాలి.



ముప్పాళ్ళ, పలనాడు జ్యోతి:- రైతులందరు పంట నమోదు చేయించుకోవాలని , వేసిన పంటను అమ్ముకోవాలంటే పంట నమోదు తప్పని సరి అని వ్యవసాయ శాఖ అధికారిఅరుణ తెలియచేసారు. మంగళవారం మండల పరిధిలోని దమ్మాలపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఏ ఓ అరుణ మాట్లాడుతూ గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుంది అని , దీని కొరకు ఆధార , సర్వే నెంబర్ , ఫోన్ కావాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ, గ్రామంలో రైతులందరూ పాల్గొన్నారు.

# అదుపుతప్పి మినీ లారీ బోల్తా



కొల్లిపర పలనాడు జ్యోతి : కొల్లిపర మండలం అన్నవరం గ్రామం సమీపంలో కృష్ణానది కరకట్టపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం కూల్ డ్రింక్స్ బాటిల్స్ తో వస్తున్న మినీ లారీ అన్నవరం గ్రామం వద్ద అదుపుతప్పడంతో రోడ్డు ప్రమాదం జరిగినది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు,కూల్ డ్రింక్స్బాటిల్స్ పగిలిపోవడం జరిగినది.

# వధూవరులకు ఆశీర్వాదం




విడవలూరు ( పలనాడు జ్యోతి) మార్చి 2 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామానికి చెందిన కుడుములు జగదీష్ మాధవి లత కుమార్తె నిహారిక - పవన్ పృథ్వీల వివాహం స్థానిక సాయిబాబా కళ్యాణమండపంలో ఆదివారం జరిగింది మాజీ ఎమ్మెల్యే వై.ఎస్.ఆర్. సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు వైయస్సార్సీపి జిల్లా రైతు అధ్యక్షుడు పూండల్ల అచ్యుత్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి మరియు ఏనేటి ప్రసాద్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు

# ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ :మార్చి 4: ఆశాలకు కనీస వేతనం, ఒప్పంద జీవోల అమలుకై, రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. మంగళవారం సిద్ధాంతం పిహెచ్సీ వద్ద మెడికల్ ఆఫీసర్ కు ఆశాలు వినతిపత్రంసమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వాలని, దశలో వారీగా ఆశ వర్కర్లకు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు ఒక మాట-పీఠం ఎక్కిన తర్వాత మరొక మాట మాట్లాడడం నేటి పాలకులకుపరిపాటైపోయిందని విమర్శించారు. వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపు నానాటికితగ్గుతున్నాయని, బడ్జెట్లో నిధులు పెంచాలని, ప్రజా ఆరోగ్యానికి భద్రతా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కారానికి ఆశా వర్కర్ ఐక్యంగా పోరాడాలని ప్రభుత్వాన్ని కదిలించే విధంగా మన పోరాటం జరగాలనిపిలుపునిచ్చారు. అందుకే 2025 మార్చి 6న జరిగే రాష్ట్ర ధర్నాలో ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కంకిపాటి లక్ష్మీకుమారి, మామిడి శెట్టి వెంకటలక్ష్మి, దొమ్మేటి దుర్గ, తప్పెట్ల గౌరమ్మ, వెన్నపు రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ కిసాన్ సంఘ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చ్ 4 కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో కిసాన్ సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా రైతుల కోసం రైతులు చేత నిర్మించబడిన రైతుల సమస్త వ్యవసాయంపై ఆధారపడి, వ్యవసాయాన్ని ఆశ్రయించుకుని జీవించే వారంతా వ్యవసాయ కార్మికులే, చేతి వృత్తుల వారు రైతులే అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగా సాంబిరెడ్డి అన్నారు. అదేవిధంగా భారతీయ కిసాన్ సంఘం 1979 మార్చ్ 4 వ తేదీన ఏర్పడి ప్రస్తుతం భారతదేశంలో 6000 గ్రామాల్లో 42 లక్షలకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న సంస్థ రైతుల స్థితిగతులను మెరుగుపరచటం భారతీయ కిసాన్ సంఘం లక్ష్యం అని జిల్లా అధ్యక్షులు కొండా కిషోర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్క రైతు తమ యొక్క నేత అని కిసాన్ సంఘం యొక్క నినాదం అని పేర్కొన్నారు. రైతులు తాము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క పంటకు లాభసాటి ధర పొందే విధంగా కిసాన్ సంఘం పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో కన్నెగంటి విజయకుమార్, నాగిరెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పేరాబత్తుల రాజశేఖరం..



అమలాపురం /ఏలూరు, పలనాడు జ్యోతి మార్చి,4: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమ, మంగళ వారాల్లో స్థానిక సర్. సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు శ్రీధర్, రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 28 టేబుళ్లపై సోమవారం ఉదయం 8.00 గంటల కు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటకు పూర్తయింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 2,18,997 ఓట్ల లెక్కింపులో 19,789 చెల్లని ఓట్లు పోను మిగిలిన 1,99,208 వ్యాలీడ్ ఓట్లలో పేరా బత్తుల రాజశేఖరం కు 1,24,702 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు, జి.వి. సుందర్ కు 16,183 ఓట్లు లభించాయి. మొత్తం 8 రౌండ్లలో 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. పేరాబత్తుల రాజశేఖరం డిటైల్ తొలి కౌంటింగ్ లోనే 1,24,702 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు ధృవపత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిఎస్పీ శ్రావణ కుమార్ సమర్ధవంతంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి రౌండులో 16,520, రెండవ రౌండులో 16,212, 3వ రౌండ్ లో 16,191, 4వ రౌండ్ లో 15,482, 5వరౌండ్ లో 15,632, 6వ రౌండ్ లో 16,254, ఏడవ రౌండ్ లో 16,040, 8వ రౌండ్ లో 12,371, మొత్తం 1,24,702 ఓట్లు లభించాయి. పి డి ఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి రౌండులో 5,815, రెండవ రౌండులో 5,421, 3వ రౌండ్ లో 5,570, 4వ రౌండ్ లో 6,446, 5వరౌండ్ లో 6,413, 6వ రౌండ్ లో 5,949, ఏడవ రౌండ్ లో 5,654, 8వ రౌండ్ లో 5,973 మొత్తం 47,241 ఓట్లు లభించాయి. జి.వి. సుందర్ కు మొదటి రౌండులో 1,968, రెండవ రౌండులో 2,238, 3వ రౌండ్ లో 2,119, 4వ రౌండ్ లో 2,484, 5వరౌండ్ లో 2,208, 6వ రౌండ్ లో 1,741, ఏడవ రౌండ్ లో 2,106, 8వ రౌండ్ లో 1,319 మొత్తం 16,183 ఓట్లు లభించారు.

ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలుః

పేరాబత్తుల రాజశేఖరం 1,24.702,కాట్రు నాగబాబు 565,షేక్ హుస్సేన్ 394,కట్టా వేణుగోపాల కృష్ణ(వేగోకట్టా), 1,017, కాంద్రేగుల నరసింహం 364, కాళ్ళూరి కృష్ణమోహన్ 190, కుక్కల గోవిందరాజు 269, కునుకు హేమకుమారి 956 కైల లావణ్య 365,గౌతం బాబు కొల్లు 317,చిక్కాల దుర్గారావు, 665 తాళ్లూరి రమేష్, 201 దత్తాత్రేయ నోరి, 567 దిడ్ల వీర రాఘవులు(డి.వి. రాఘవులు), 47,241 దొరబాబు యాళ్ల, 303 నీతిపూడి సత్యనారాయణ, 161,పినిపే నాగభూషణ వర్మ 68, పిప్పళ్ళ సుప్రజ 479, పేపకాయల రాజేంద్ర(శుభ) 199, బొడ్డు శ్రీనివాసరావు 152, బొమ్మనబోయిన వి.ఎస్.ఆర్. మూర్తి 119,బొమ్మిడి సన్నీరాజ్ 398,బండారు రామమోహన్ రావు 709,భీమేశ్వరరావు చిక్క 254, మాకి దేవీప్రసాద్ ,146 మెర్ల శాస్త్రులు 103, మోకన అంబేద్కర్ 129, రాజపూడి 95, జి.టి. రామారావు 39, రేవులగడ్డ ముఖేష్ బాబు 96 ,వానపల్లి శివగణేష్ 772, శ్రీనివాస్ విష్ణువర్ధుల 190 ,యం.శ్రీనివాసరావు(యం.ఎస్.ఆర్) 41,జి.వి. సుందర్ 16,183, హాసన్ షరీఫ్ లకు 759 ఓట్లు పోలయ్యాయి.

# మానవతా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ





పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: తణుకు: మార్చి 4: ప్రతి ఒక్కరు మొక్కలు వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. చెట్లు ప్రగతికి మెట్లు అని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయని పర్యావరణ పరిరక్షణ కమిటీ కన్వీనర్ దల్లి రామాంజనేయ రెడ్డి అన్నారు .స్థానిక ఏ కె టి పి హై స్కూల్ విద్యార్థులకు మొక్కలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని తెలిపారు . మానవత రాష్ట్ర కన్వీనర్ రాధా పుష్పవతి కోరిక మేరకు పాఠశాలకు వచ్చి మొక్కలను పంపిణీ చేశామని. మొక్కలు తీసుకున్న విద్యార్థులు వాటన్నిటిని పరిరక్షించాలని అప్పుడే వాతావరణ కాలుష్యాన్ని నివారించగలమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 3000 మొక్కలను పంపిణీ చేశామని అన్నారు.పాఠశాల ఆవరణలో కొబ్బరి మామిడి జామ మొక్కలను నాటారు. తదనంతరం శ్రీమతి చిట్టూరి సుజాత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోడూరీ రాధా పుష్పావతి రామాంజనేయ రెడ్డి కి జిల్లా కన్వీనర్ త్రిపుర కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నే రత్నకుమారి, నిడదవోలు సత్తి రాజుస్కూల్ హెడ్మాస్టర్ తాళ బత్తుల రామకృష్ణ జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్, అధ్యక్షురాలు కటారి శారదా దేవి తణుకు మండలం చైర్మన్ వివి రామకృష్ణ, సెక్రటరీ రామకాశి, ట్రెజరర్ అక్కిన కాశీ విశ్వనాథం, జిల్లా కమిటీ సభ్యులు వివి హనుమంతరావు, తణుకు మండల సభ్యులు కటారి కాశీ విశ్వనాధ రాజు, కే వాణి, డాక్టర్ కే రామలక్ష్మి, వీరభద్రం, పాతూరి శివన్నారాయణ, అక్కిన లక్ష్మీ నరసమ్మ, మణిదీప్ మానవతా సభ్యులు పాల్గొన్నారు

# నంది వాహనం బహూకరించిన యస్ వి పాలెం మాజి సర్పంచ్ కట్టిపల్లి భవాని సింహాద్రి



కావలి పల నా డు జ్యోతి మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోగోలు మండలం యస్ వి పాలెం గ్రామంలోని శివాలయం(విఘ్నేశ్వరాలయం)నకు యస్ వి పాలెం మాజి సర్పంచ్ మరియు మాజి రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు దంపతులు రూ 1,70,000 విలువ గల కంచు నంది వాహనం బహుకరించారు ఈ సందర్భంగా భవాని సింహాద్రి దంపతులు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు శివాలయం నకు నంది వాహనం బహుకరించే భాగ్యం దొరికిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నంగి బలరామయ్య ఇష్టాటి చెంచురెడ్డి ,మాజి సర్పంచ్ అన్నంగి నాగమ్మ శేషయ్య లు రామలింగం నాగార్జున రెడ్డి, అన్నంగి వెంకట రమణయ్య అన్నంగి సుబ్బారావు గోల్ల హరిబాబు,పొంగులూరు అశోక్, గ్రామ పెద్దలు పొగడం దనంజయ్య,రాజు నాగేశ్వర రావు, సారా శివకృష్ణ ,ద్వారం వెంకట రమణయ్య, మీసాల గోపి ,పొగడం వినయ్ ,పాకనాటి విజయ్,మర్రి చంద్రమౌళి మీసాల మధు తదితరులు పోల్గొన్నారు

# మోడల్ ప్రయిమరీ స్కూల్గా మార్చాలని విజ్ఞప్తి




మండపేట :పలనాడు జ్యోతి: పట్టణంలోని శ్రీ పటేల్ మున్సిపల్ ప్రయిమరీ పాఠశాలను మోడల్ ప్రయిమరీ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చింతల జయమణి, టిడిపి నియోజక వర్గ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్, 23వ వార్డు టీడీపీ ఇన్ చార్జి బొడ్డు రామకృష్ణ, 24వ వార్డు టిడిపి ఇన్ఛార్జి కడియాల వెంకటలక్ష్మిలు విజ్ఞప్తి చేశారు. మంగళవారంఈ రెండు వార్డుల పరిధిలో ఉన్న పటేల్ స్కూల్లో ఎస్ఎంసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.సుబ్బాయమ్మ, ఉపాధ్యాయు రాలు ఎ.కావేరీలతో కలిసి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. ఇప్పటి వరకు 1, 2 తరగతులకే పరిమితంగా ఉన్న పాఠశాలను మోడల్ ప్రయిమరీ స్కూల్గా అప్ గ్రేడ్ చేసి 3,4,5 తరగతులు ప్రవేశ పెట్టాలని కోరారు. రెండు వార్డుల పరిధిల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని, వారంతా దూరంగా వుండే పాఠశాలకు వెళ్లలేక ప్రయాస పడుతున్నారని అన్నారు. వార్డులో సౌకర్యవంతంగా ఉన్న తమ పాఠశాలలోనే 3,4,5 తరగతులు చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.05.03.2025

# బడబాగ్ని ఆంజనేయ రాజుకి కళాంజలి ప్రతిభ అవార్డు ప్రధానం

నెల్లూరు (పలనాడు జ్యోతి )మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో అటు నాట రంగంలోనూ, ఇటు సినీ. టీవీ రంగాల్లోనూ తనదైన నాటనాచాతుర్యంతో అందరినీ మెప్పించి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో బహుమతులందుకున్న విశిష్ట నటుడు బడబాగ్ని ఆంజనేయ రాజు అని వ్యక్తులు కొనియాడారు. ఈనెల నెల్లూరు టౌన్ హాల్ లోని ఏసీ హాల్ లో అల్లూరు కు చెందిన విలక్షణ నటుడు.. కేంద్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడైన ఆంజనేయరాజుకు, కళాంజలి ' సంస్థ ప్రతిభ అవార్డు నిచ్చి గౌరవించింది. కళాంజలి అనంత్ సౌరద్యంలో జరిగిన ఈ సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి. వీరి శెట్టి హజరత్ బాబు. ప్రముఖ వైద్యులు జేవీ రామ్మోహన్ . నలుబోలు బలరామయ్య నాయుడు. కనగలూరి రమణారావు. జేపీ రావూరి జగన్ మోహన్ కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్ వాసంతి తదితరులు పాల్గొని నటునిగా రచయితగా దర్శకునిగా ఆంజనేయ ఆంజనేయలి ప్రతి భాపాట వాలను ప్రశంసించారు అనంతరం కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శివప్రియమ్మ దంపతులు ఆంజనేయుల్ని ఘనంగా సన్మానించి పురస్కారాన్ని బహుకరించారు ఈ సభలోని ప్రముఖ గాయాని ఐవిలున్ ఎ స్ జ్ఞాన చిత్రకళలో గిన్నిస్ బుక్ అవార్డు అందుకున్న సుందర బాబు లాయర్ పత్రిక సబ్ ఎడిటర్ మద్దూరు శ్రీనివాసులకు కళాంజలి ఆధ్వరంలో ఆత్మీయ సన్మానాలు జరిగాయి తోలుత ఆంజనేయులు నటన జీవిత



ప్రస్థానంపై బోచర్ ను ఆవిష్కరించారు ఆ పాత మధుర గీతాల తో సభ ప్రారంభమైంది వ్యాఖ్యత బెనర్జీ డా ఎం సుబ్రహ్మణ్యం గాయకుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకట్ట గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం

కావలి పల నా డు జ్యోతి: (04-03-2025) కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సురేష్ క్యాటరింగ్ నిర్వహులు యెండ్లూరి సురేష్ బాబు వారి తండ్రి కీ శే యెండ్లూరి. సుబ్బానాయుడు 5వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ చెరువుకట్ట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత యెండ్లూరి సురేష్ బాబు, యెండ్లూరి.లలిత్ కుమార్,దాత కుటుంబ సభ్యులు మహేష్ , హరిక్రిష్ణ మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ యెండ్లూరి.సురేష్




బాబు వారి తండ్రి జ్ఞాపకార్థంగా గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.. అలాగే వారి తండ్రి యెండ్లూరి సుబ్బానాయుడి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

అమరావతి పల నాడు జ్యోతి అమరావతి మండలం ధరణికోట రైతు సేవ కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, సెర్ప్ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయశాఖల తో మండలం స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమల కుమారి, క్రోసూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె. హనుమంత్ రావు. మండల వ్యవసాయ శాఖ అధికారి అహ్మద్, మండల ఉద్యాన వన శాఖ అధికారి శ్రీ నిత్యా హాజరు కావడం జరిగింది . హనుమంతరావు హాజరై మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలం లో పీఎండీస్(నవధాన్య విత్తనాలు)చల్లాలని చూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడపీడల నివారణ జరుగుతుందని తెలియజేయడం జరిగింది. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి రైతు వారికున్న మొత్తం భూమిలో పి ఎం డి ఎస్ (నవధాన్య) విధానం ఆచరించాలని ఈ విధానం వలన భూమిలో వివిధ రకాల సూక్ష్మజీవులు వృద్ధి చెందడం భూమికి కార్బన్ శాతం చేరడంతో పాటు పశువులకు మేతగా కూడా ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది . జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ రాజు మాట్లాడుతూ ప్రతి యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లో గల ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా చూడాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కూరగాయలు ఆకులు తీసుకోవడం వల్ల వాటిలో విషపూరితమైన రసాయన పురుగు మందులు అధికంగా ఉన్నందువలన భయంకరమైన క్యాన్సర్ గుండె జబ్బు రక్తహీనత వస్తుందని సూచించడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారి అహ్మద్ మాట్లాడుతూ ప్రతి రైతు అంతర పంటల విధానం ఆచరించాలని వీటి



వలన చీడపీడల ఉధృతి తగ్గుతుందని భూమి సారవంతమవుతుందని, అంతేకాకుండా ప్రతి రైతు తన సొంత విత్తనం ను వినియోగించాలని సూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో నవధాన్య సాగు చేసి ఉత్తమ ఫలితాలు సాధించిన ఆదాం అనే రైతుకు సన్మానం చేయడం జరిగింది. తరువాత వేసవికాలంలో కూడా విత్తనాలు మొలకెత్తడానికి వీలుగా విత్తన గుళికల విధానం ఎలా చేయాలో ప్రదర్శన చేసి చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలం లోని అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్, మండల సీసీలు బాజి,సుబాని, జిల్లా సిబ్బంది నందకుమార్ ,సైదయ్య, మేరీ డివిజన్ మాస్టర్ ట్రైనర్ మధుబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సీ సి బాజి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆవిర్భావ సభను విజయవంతం చేయండి.. జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు





పలనాడు జ్యోతి పిఠాపురం మార్చ్ 4: పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆవిర్భావ సభకు పిఠాపురం నియోజవర్గ పరిశీలకులుగా దాసరి రాజు పిఎం రాజులను అధినేత పవన్ కళ్యాణ్ నియమించినట్లు ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు తెలియజేశారు. సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూ గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించి జనసేన పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జరుపుకునే మొదటి పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలియజేశారు. పిఎన్ రాజు చోడవరం ఇంచార్జ్ మాట్లాడుతూ ఆవిర్భావ సభను విజయవంతం చేసేందుకు ఇప్పటికే కమిటీలు నియమించడం జరిగిందని ఈ కమిటీల తో పాటు ఆహ్వాన కమిటీని కూడా ఏర్పాటు చేశామని మీరందరూ సమన్వయంతో పనిచేసి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఇతర జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు ఘన స్వాగతం పలికి ఆతిథ్యాన్ని అందించాలని ఆయన కోరారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాదు విజయానికి ప్రధాన భూమిక నిర్వహించిన బేజవాడ

వినుకొండ పలనాడు జ్యోతి ఆలపాటి రాజేంద్రప్రసాదు విజయానికి ప్రధాన భూమిక నిర్వహించిన వ్యక్తి బేజవాడ అని అన్నారు. వారు వృత్తి ఉపాధ్యాయ, ప్రవృత్తి ఉపాధ్యాయులకు సేవ చేయడమే వారి సంకల్పం.ఆయనే బేజవాడ వెంకట నాగేశ్వరరావు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి.గుంటూరు,క్రిష్ణా పట్టబద్రుల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి అలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కొరకు కంకణ బద్ధులై పార్టీ అభ్యర్థి విజయానికి కృషిలో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాల నలు మూలల వివిధ సంఘాల నాయకులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి సమన్వయంతో పని చేసిన ఏకైక కార్య సాధకులు బెజవాడ.వీరు ఉమ్మడి గుంటూరు జిల్లా అంతట విస్తృతంగా పర్యటించి,పలు ఉపాధ్యాయ సంఘాల సహాయ,సహకారంతో వ్యక్తిగతంగా,సంఘ సభ్యులతో కరపత్రాలు,విద్యా సదస్సులు ద్వారా పలు సమావేశాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లలో ప్రభుత్వం నిర్వహిస్తున్న,అమలు చేయబోతున్న మ్యానిఫెస్టోలోని పలు అంశాలపై అవగాహన కల్పించి ఓటర్లను ఆకట్టుకునేందుకు విశేష కృషిచేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కు సింహం భాగంలో నిలబడి ఏకైక వ్యక్తి బెజవాడ అని పలువురు కొనియాడారు.ఆలపాటి ఘన విజయానికి ఎంతగానో తోడ్పడిన ధీశాలి.బెజవాడంటే ఉమ్మడి గుంటూరు జిల్లాని గుంటూరు



జిల్లా అంటే నాగేశ్వరరావు ని తెలియని వారేవరు ఉండరు.గత ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులు,విద్యా సంస్థలకు వారు నిర్వహిస్తున్న ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది మన్ననలు పొంది ప్రభుత్వం,ప్రైవేటు సంస్థలు ద్వారా ఎన్నో అవార్డులు అందుకోవడం విశేషం.ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ బెజవాడ నాగేశ్వరరావు కి చరవాణి ద్వారా ధన్యవాదాలు తెలిపడం కొస మెరుపు.

# లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆద్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసారు.

కావలి (పలనాడు జ్యోతి )మార్చి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లైఫ్ లైన్ ఫౌండేషన్ వారు సాయిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు మరియు ఇతర పరీక్ష సమాగ్రి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రదానోపాధ్యులు బాలకృష్ణయ్య మాట్లాడుతూ రామమూర్తి సాయిపేట పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. వారు అకస్మాత్తుగా చనిపోయారు. రామమూర్తి మరణానంతరం వారి పేరు మీద వారి కుమారులు లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్, సాయిపేట సాగు నీటి సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పలు సూచనలు చేశారు. కష్టించి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని, విద్యార్థులు ఎటువంటి భయాందోళనకూ గురికాకుండా ఉండాలన్నారు. జరగబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘసంస్కర్త గంటా అరుణ మాట్లాడుతూ మన జీవితంలో మనం ఎలా మెలగలి ఎలా వుండాలి అని మార్గనిర్దేశం చేసేది ఉపాధ్యాయుడు. మనకి పునాధి పడేది పాఠశాలలో. కాబట్టి మన జీవితంలో అత్యధిక ప్రాముఖ్యత వహించేది గురువు. సమాజంలో మనం ఎలా మెలగాలి, చరిత్ర నుండి మనం ఏం తెలుసుకోవాలి అని నేర్పేది



గురువు అని అన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుంధని విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణయ్య, సాయిపేట సాగు నీటి సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సంఘసంస్కర్త గంట అరుణ, కామ్రేడ్ గంటా లింగయ్య సతీమణి అనసూయమ్మ, సాయిపేట పంచాయతీ అభివృద్ధి వేదిక గంటా శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు నాయబ్, ముఖేష్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ

అమలాపురం :పలనాడు జ్యోతి: స్థానిక శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను మంగళ వారం జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యా ర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షకు హాజరు కాని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి నేపథ్యంలో తాగు నీటికి ఇబ్బంది లేకుండా తీసుకున్న చర్యలతో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల తోపాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో పాటు భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించి తగు సూచన లు చేశారు సిట్టింగ్ స్వాడ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ తనిఖీచేసి మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. అత్యవసర కమ్యూనికేషన్



నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్ వారికి మాత్రమే కీప్యా డ్ సెల్ఫోన్ అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు గదుల్లో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఏమాత్రం విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని అన్నారు. ఇంటర్మీడియెట్ విద్య పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 20వ తేదీ వరకు 40 కేంద్రాల్లో 27,312 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతున్నారన్నారు పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్, ఫేక్ న్యూస్ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలతో పాటు పలు సిటింగ్ స్క్వాడ్లు విధుల్లో పాల్గొన్నాయని అన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు





కాకినాడ జిల్లా పిఠాపురం పలనాడు జ్యోతి మార్చి 4: పిఠాపురం పట్టణ శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి పాదగయ దేవస్థానం వారి హుండీ లెక్కింపు కార్యక్రమం, సిఎఫ్ఓ సిహెచ్.రామ్మోహనరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, జోగా సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ సహాయ కమీషనరు మరియు కార్య నిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ఏసీ మరియు ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకుని 17 రోజులకుగాను 11,74,660/- రూపాయిలు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని, ఈసారి ఆదాయం బాగా పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అర్చకులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుతున్న వివేకానంద విద్యార్థులు..

రాజోలు (కోనసీమ) :పలనాడు జ్యోతి: మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల లో 7, 9 తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మానవత్వం చాటారు. వారు కిడ్డీ బ్యాంక్ లో దాచుకున్న డబ్బులతో అనాధ వృద్దులకు భోజనం ఏర్పాటు చేశారు. సుమారు 5000 రూపాయలు వెచ్చించి చేపల పులుసు, స్వీట్ , అరటిపండు, మూడురకాల కూరలతో మంచి భోజనం స్వయంగా వడ్డించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇటువంటి సహాయం చేయుటకు ముందుకు వచ్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ పి.వి.వి.వర ప్రసాద్ అభినందించారు. ప్రతీ నెలా 4 రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. మిగిలిన తరగతుల విద్యార్థులు కూడా రానున్న రోజుల్లో అనాధ వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేయనున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని వృద్దులకు సహాయం చేయుటకు మిగిలిన వారు ముందుకు



రావాలని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మీ సునీత, సూర్యనారాయణ, 7,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాయన రహిత ఆహారంతోనే ఆరోగ్యం

పలనాడు జ్యోతి:ఆలమూరు (కోనసీమ) : పురుగుమందులు, రసాయన ఎరువులు లేకుండా ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహారోత్పత్తులతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, రోగాలు లేని జీవితాన్ని ఆనందించవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండలంలోని నర్సిపూడిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం, ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
బుధవారం.05.03.2025

# జగనన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేయండి

అనంతపురం :పలనాడు జ్యోతి: గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్లు, అంతకు ముందు టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల పేరుతో కోట్ల రూపాయల వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన గృహాలను వెంటనే పూర్తి చేసి పేదలకు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి, ఆలమూరు గ్రామాల్లో పేదల కోసం నిర్మించిన జగనన్న కాలనీలను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్‌లో సుమారు పదివేల మంది పేదలు జగనన్న ఇళ్లకు అర్హులుగా ఎంపికయ్యారన్నారు. వారికి కొడిమి, ఆలమూరు పంచాయతీల్లో స్థలాల కేటాయించి నిర్మాణాలు చేపట్టారని, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం ముగిసినా కొడిమి దగ్గర ఒక్క ఇల్లైనా పూర్తి కాలేదని తెలిపారు. ఆలమూరు దగ్గర 7,500 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇక్కడ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోదంటూ లబ్ధిదారుల నుంచి అదనంగా కాంట్రాక్టర్ రూ. 35 వేలు వసూలు చేశారని చెప్పారు. డబ్బులు తీసుకున్నా ఆలమూరు కాలనీలో పది శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. నిర్మాణం పూర్తయిన వంద ఇళ్లకు మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిగా ఆగాయన్నారు. ఈ నిర్మాణాల కోసం కొడిమి, ఆలమూరు దగ్గర లక్షల విలువ చేసే ఐరన్ తుప్పు పట్టిందని తెలిపారు. అక్కడి ఇసుక, కంకర, ఐరన్ యథేచ్ఛగా దొంగలిస్తున్నా అడిగే వారు లేరన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం జెఎన్‌టియు కళాశాల వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ



నిర్మాణ పనులను ఆపేసిందని తెలిపారు. పేదవారికి ఇళ్లు ఇస్తామని ఆశ చూపి ప్రభుత్వం మారడంతో వారి ఆశలపై నీళ్లుచల్లుతున్నారని అన్నారు. పూర్తికాని టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులు కంతులు చెల్లించాలని పేదలకు బ్యాంకులు నోటీసులు పంపుతున్నారన్నారు. నేటి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జగనన్న, టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి పేదలకు వాటిని పంపిణీ చేయాలని కోరారు. లేకుంటే లబ్ధిదారుల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మన్నీల రామాంజనేయులు, రాప్తాడు కార్యదర్శి పోతులయ్య, స్థానిక నాయకులు నాగార్జున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ లో ఎస్.ఆర్.జి.ఇ.సి క్రీడాకారుల ప్రతిభ

గుడ్లవల్లేరు (కృష్ణా) :పలనాడు జ్యోతి: స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ టీములు ఎస్.ఆర్.ఎం.ఎపి యూనివర్సిటిలో ఫిబ్రవరి 27, 28 - మార్చి 1 వ తారీఖులలో నేషనల్ లెవల్ స్పోర్ట్స్ ఫెస్ట్ లో మహిళల వాలీబాల్, కబడ్డీ లో ప్రథమ స్థానం, పురుషుల మహిళల కంబైన్డ్ చెస్ లో ప్రథమం, పురుషుల కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. అంతేకాకుండా జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హైదరాబాద్ లో నిర్వహించిన నేషనల్ ఫెస్ట్ లో మహిళల ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ కళాశాల టీములు అన్ని రకాల క్రీడా పోటీలలో జె.ఎన్.టీ.యూ పోటీలలో మరియు ఇతర



క్రీడా పోటీలలో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని తెలిపారు .ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఎం.శివ శంకర్, జి.వెంకటేష్, డి.పూజితలు, కళాశాల యాజమాన్యము, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ఎం.ఆర్.సి. హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్స్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ముద్దనూరు (కడప) :పలనాడు జ్యోతి: ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. బడుగువారిపల్లె,అరవేటిపల్లె గ్రామాల్లో మంగళవారం ఎఒ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. ద్రవ జీవామృతం తయారు చేసే పద్దతి పని చేసే విధానం గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు చేసిన అలసంద పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకోవడం కోసం పసుపు రంగు జిగురు,బ్లూ రంగు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసి పూర్తి చేయించుకోవాలన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కానీ రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నుజహాత్,రామసుధ,ముని భూపాలుడు, పుష్పావతి పాల్గొన్నారు.



# ప్రాథమిక బడులు విచ్ఛిన్నం

జామి : పలనాడు జ్యోతి: నూతన విద్యా విధానం అమలుకు కూటమి ప్రభుత్వం పావులు కదుపుతోంది. దీంతో భవిష్యత్తులో ప్రాథమిక బడి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒకే పంచాయతీలో ఉన్న ప్రాథమిక బడుల నుంచి 3,4,5 తరగతులను మోడల్ ప్రైమరీ స్కూళ్ల పేరిట విలీయం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే పాఠశాల విద్యాకమిటీల ఆమోదాన్ని తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అయితే గ్రామంలో పాఠశాల విద్యార్థులను మోడల్ ప్రైమరీ పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు. జామి మండలంలో 50 ప్రభుత్వ బడుల్లో సుమారుగా 2,780మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి సుమారు 200కు పైగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు. నూతన విద్యా విధానం అమల్లో భాగంగా ప్రాథమిక బడుల ఉనికిని కనుమరుగు చేసే చర్యలకు నాడు వైసిపి ప్రభుత్వం, నేడు టిడిపికూటమి ప్రభుత్వం పూనుకున్నాయి. గత ప్రభుత్వం అమలు చేసిన 117జీవోను రద్దు చేసి, ఫౌండేషన్ బడులు ఏర్పాటు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ 117 జీవోనే దొడ్డిదారిన అమలు చేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే ఒకే పంచాయతీలో ఉన్న ప్రాథమిక బడుల్లో 3,4,5 తరగతులను వేరు చేసి, ఒక మోడల్ ప్రైమరీ పాఠశాలలో కలిపేయాలని ప్రతిపాదనలు సేకరిస్తుంది. ఈ లెక్కన మండల కేంద్రమైన జామి మాధవరాయమెట్ట ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతి



విద్యార్థులను నెయ్యిల వీధి మోడల్ ప్రైమరీ స్కూలులో విలీనం చేసేందుకు రంగం సిద్ధం చేసింది. అదే జరిగితే, నేషనల్ హైవే దాటి, రెండు కిలోమీటర్ల దూరం విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకు అక్కడ తల్లిదండ్రులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. భీమసింగి పంచాయతీలో పాఠశాల విషయమై, చెరువులోపల, యాతపాలెం, చిల్లపాలెం బడుల నుంచి 3,4,5 తరగతులను తరలించే ప్రతిపాదనలను విద్యా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. లొట్లపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్‌కు అలమండ సంత, లొట్లపల్లి పాఠశాలల విద్యార్థులను తరలించేందుకు సిద్ధం చేశారు. కానీ అక్కడ అదే పరిస్థితి. మరోవైపు మోడల్ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ప్రక్రియలో సుమారుగా 15 నుంచి 20మంది వరకు టీచర్ పోస్టులు ఖాళీ కానున్నాయి. ఆ సంగతి అంటుంచితే, మోడల ప్రైమరీ స్కూళ్ళ ఏర్పాటు పేరుతో విద్యార్థులకు చేరువుగా ఉన్న ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు (బిపిఎస్)గా మార్చి, భవిష్యత్తులో వాటి ఉనికిని దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉందని మేధావులు అంటున్నారు.ప్రాథమిక బడులకు ప్రమాదం కూటమి ప్రభుత్వం చెబుతున్నట్లు ప్రాథమిక బడులను పెద్ద ఎత్తున బేసిక్ ప్రాథమిక బడులుగా మారడం ఖాయం. దీంతో కొద్ది రోజులకు ప్రాథమిక ఉనికిని దెబ్బతీసి భవిష్యత్తులో వాటిని కనిపించకుండా చేయడమే ఎన్ఇపి ఉద్దేశం. బేసిక్ బడులుగా మారిస్తే, మండలంలో చింతాడ, పావాడ, జాగారం ఇలా సగానికి పైగా, ప్రాథమిక పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు ఖాళీ అవుతారు. ఆ తరువాత విద్యార్థులు లేరన్న సాకుతో వాటికి సులువుగా మూసేయ్య వచ్చన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

సమగ్ర చర్చ జరగాలి

ప్రభుత్వం 117 జీవోను రద్దు చేసి, మోడల్ ప్రైమరీ బడులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజల్ని నమ్మించడం బూటకం మాత్రమే. ఎన్ఇపి అమల్లో భాగంగా చేస్తున్న ఈ చర్యలపై మేధావులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతో సమగ్ర చర్చ జరపాలి. విద్యను ఆర్థిక లాభాల కోణంలో చూడగూడదు. దళిత, గిరిజన, పేదల కుటుంబాలకు దోహదపడే ప్రాథమిక బడుల ఉనికిని రకరకాల పేర్లతో దెబ్బతీయడం వారికి విద్యను దూరం చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆలోచన మారాలి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగా శిక్షణా కార్యక్రమం

కడప :పలనాడు జ్యోతి: మహిళలు శారీరకంగా మానసికంగా దఅఢంగా ఎదిగేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్టెప్ సీఈవో సి. సాయి గ్రేస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మహిళ శక్తి కేంద్రం లో మంగళవారం అంగన్వాడి వర్కర్లు? మెప్మా పరిధిలోహె గల మహిళ సంఘాలకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి గ్రేస్ మాట్లాడుతూ ప్రతి మహిళ యోగ తప్పకుండా చేయాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా మహిళా, శిశు సంక్షేమ, మహిళా సాధికారిక అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మన శరీరం, శరీరంలో జరిగే మార్పులను కొన్ని సిగల్స్ ద్వారా మనకు కొన్ని అలెర్ట్ ను ఇస్తుందని, అది గమనించి వెంటనే చర్యలు తీసుకుంటే చాలా వరకు రుగ్మతలను నివారించవచ్చునని తెలియజేశారు. మహిళ పని చేసే చోట కావచ్చు, ఇంట్లో పనుల వచ్చు కానీ చాలా వరకు ఒత్తిడికి లోనూ అవుతూ ఉంటారని, ఆ ఒత్తిడిని నివారించాలి అంటే యోగా చాలా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యోగానిపుణులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ "యోగ" భారతీయ సంస్కఅతిలో భాగమైన ఒక ప్రక్రియ అని, ప్రపంచానికి భారత్ ఇచ్చిన కానుక యోగ అని, మానవుల దేహాన్ని, మనసును సంతులనం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చేది యోగ అని అన్నారు. వేలాది సంవత్సరాలుగా నిరూపితమవుతూనే ఉందని. అందుకే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అన్ని వర్గాల ప్రజలు యోగాను ఆచరిస్తున్నారని అన్నారు. ఆధునిక




జీవన శైలి కారణంగా ఎదురవుతున్న అనేక రుగ్మతలను నివారించగలిగే శక్తి, స్వస్థత కలిగించే శక్తి యోగాకు ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి యోగా చక్కటి సాధన అని తెలిపారు.అనంతరం మహిళల చేత యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం తదితర యోగ ప్రక్రియలను సాధన చేయిస్తూ వాటి ప్రయోజనాలను మరియు వాటి వెనకున్న శాస్త్రీయ దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 6న ఆశా వర్కర్ల చలో విజయవాడ

నందికొట్కూరు టౌన్ (నంద్యాల) :పలనాడు జ్యోతి: ఆశా కార్యకర్తల హక్కుల సమస్యల పరిష్కారం కోసం 6 వ తేదీన చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గం అని అందుకు 6 వ తేదీన తారీఖున ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున చలో విజయవాడకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకపక్క న్యాయస్థానాలు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని చెప్పుతున్నప్పటికీ న్యాయస్థానాల మాటలు లెక్కచేయకుండా కార్పోరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతుందని ఆయన మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలని, ఒప్పందం జీవోలు అన్ని వెంటనే విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మనెంట్ పోస్టు ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని, దశలవారీగా ఆశ వర్కర్స్ కు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని సర్టిఫికెట్ ఇవ్వాలని, ఆరోగ్య రంగానికి బడ్జెట్ లో నిధులు పెంచాలని భద్రతా చట్టం చేయాలని, డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని తదితర సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 6 వ తేదీన తారీఖున చలో విజయవాడ కార్యక్రమాన్ని సిఐటియు



ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని అందుకు మండలంలోని ప్రతి ఆశ కార్యకర్త హాజరు హై తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. అనంతరం జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యశస్విని, జూపాడుబంగ్లా ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బాస లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాంబాబు. ఆశ కార్యకర్తలు భారతి, లక్ష్మీదేవి, రాణమ్మ, బాలమ్మ, ఈశ్వరమ్మ ,ప్రమీల,సావిత్రమ్మ, మరియమ్మ, జయమ్మ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడరా?

సాలూరు :పలనాడు జ్యోతి: 'పట్టణంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు మురికివాడల్లో మహిళలు చెప్పిన సమస్యలు నాకు ఇంకా గుర్తున్నాయి, సామాజిక మరుగుదొడ్లు వినియోగంలో లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు నాతో చెప్పారు, మహిళలు ఆత్మగౌరవం కాపాడలేని స్థితిలో ఉన్నందుకు చింతిస్తున్నా, వారం రోజుల్లో పట్టణంలోని సామాజిక మరుగుదొడ్లు మరమ్మతు చేయాలి, నిధులు లేకపోతే జిల్లా కలెక్టర్‌ను అడిగి నేను మంజూరు చేయిస్తా' అని సాక్షాత్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన రోజు అన్నారు. మంత్రిగా ఆమె పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కొద్ది రోజుల్లోనే మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సంధ్యారాణి చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ పట్టణ ప్రజలకు గుర్తున్నాయి. దాదాపు 8నెలల క్రితం ఆమె మున్సిపల్ అధికారులకు వారం రోజుల్లో సామాజిక మరుగుదొడ్లు మరమ్మతు చేయాలని అల్టిమేటం ఇచ్చారు. పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న మురికివాడల్లో సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. దాదాపు 20 ప్రదేశాలలో ఉన్న మరుగుదొడ్లు మరమ్మతుకు నోచుకోక నిరుపయోగంగా వున్నాయి. దీని



ఫలితంగా ఆ మురికివాడల్లో నివసించే మహిళలు బహిర్భూమికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుమారు రెండేళ్లుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మరుగుదొడ్ల తలుపులు ఛిద్రమవ్వడం, రన్నింగ్ వాటర్ సౌకర్యం లేకపోవడంతో అవి వినియోగంలో లేవు. ఈ మరుగుదొడ్ల మరమ్మతు పనులకు రూ. 20లక్షల నిధులు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారు. అయితే మరుగుదొడ్ల మరమ్మతులకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ ఖజానా లేవు. మున్సిపల్ జనరల్ ఫండ్‌లో ఉన్న నిధులు మున్సిపాలిటీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలకే సరిపోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక మరుగుదొడ్లు మరమ్మతు చేయలేమని అధికారులు ఎప్పుడో చేతులెత్తేశారు. ఈ విషయాన్ని మంత్రి సంధ్యారాణి దృష్టికి కూడా తీసుకెళ్ళారు. నిధులు లేకపోతే జిల్లా కలెక్టర్‌ను అడిగి తీసుకొస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆమె జిల్లా కలెక్టర్‌ను అడిగారా, అడిగినా కలెక్టర్ నిధులు లేవన్నారేమో గాని సామాజిక మరుగుదొడ్ల మరమ్మతు పనులు మాత్రం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలాయి. మరో రెండు నెలల్లో శ్యామలాంబ గ్రామదేవత పండుగ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నారు. లక్షలాది మంది దూరపు బంధువులు, స్నేహితులు పండగకు రానున్నారు. మురికివాడల్లో నివశించే పేద మహిళలకు సామాజిక మరుగుదొడ్లే దిక్కు.అలాంటి పరిస్థితుల్లో వాటిని మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. మరుగుదొడ్ల మరమ్మతులకు అవసరమైన రూ. 20 లక్షలు మంజూరు చేయలేని దుస్థితిలో మున్సిపాలిటీ వుందనే విషయం స్థానిక మంత్రికి తెలిసినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులు మంజూరుకు కృషి చేయకపోవడం చర్చనీయాంశమవుతోంది. ఎనిమిది నెలలవుతున్నా మరుగుదొడ్ల మరమ్మతు పనులపై మంత్రి హామీ నీటి మీద రాత లా మిగిలింది.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలి : ఈవోపీఆర్డి ఆర్ శ్రావణ్ కుమార్

చాగల్లు (తూర్పు గోదావరి) :పలనాడు జ్యోతి: గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి వహించాలని చాగల్లు మండలం ఈవోపీఆర్డి ఆర్.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు చాగల్లు మండలంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి స్థానిక క్లాప్ నేత్రాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్తన సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. గ్రామస్తులు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చెత్తకుండీలో వేయాలని సూచించారు. అనంతరం బిన్, బ్యాగ్ వ్యవస్థ గురించి స్థానిక మహిళలకు వివరించారు. దీనిలో భాగంగానే నెలటూరు గ్రామంలో చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి నెప్రహుహెు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



RNI No. APTEL/2023/86199

# సంపాదకీయం

## విద్యార్థి ఎన్నికలు.. ప్రగతికి బాటలు

చదువుకుంటూనే సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అసాంఘిక శక్తులపై పోరాటం చేసేవాడు విద్యార్థి. అతని నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదం చేస్తాయి. ఇలా యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ నేతలుగా ఎదిగిన అనేక మంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవ చేశారు. ప్రస్తుతం సెంట్రల్ వర్సిటీలు, కొన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో తప్పితే.. ప్రభుత్వాలు విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదు. దీంతో సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు.

విద్యార్థి సంఘ ఎన్నికల జరిగిన కాలంలో విద్యార్థులందరూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు. నాణ్యమైన విద్యాబోధన డిమాండ్ చేయడంతో పాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసేవారు. విద్య ప్రైవేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిచేవి. ప్రశ్నించే తత్వం ప్రతి విద్యార్థిలో ఉండటంతో విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. అటు సామాజిక ఉద్యమాల్లోనూ విద్యార్థులు కీలక పాత్ర పోషించేవారు.

ప్రస్తుతం చాలా మంది రాజకీయ నాయకులు ప్రజల కంటే వారి స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ కుల, మత, ప్రాంతీయ భావాలను రెచ్చగొడుతున్నారు. పదవుల్లో ఉండగానే వారసులను రాజకీయరంగ ప్రవేశం చేయించి, భవిష్యత్తు తరాలపై వారిని బలవంతంగా రుద్దుతున్నారు. ఈ పోకడలను మనం ప్రోత్సహించినా, కొనసాగించినా ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలాకాలం పాటు సాధారణ ఎన్నికలతో సమాంతరంగా విద్యార్థి సంఘం ఎన్నికలు కూడా నిర్వహించేవారు. తద్వారా విద్యార్థి సంఘాల నుంచి గొప్ప నాయకులు వచ్చేవారు. 1980%-%1985 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల వల్ల విద్యార్థి సంఘ ఎన్నికలను ప్రభుత్వాలు రద్దు చేశాయి. తరువాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మాజీ ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. 2006 సెప్టెంబర్‌లో ఆ కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూనివర్సిటీలకు, కాలేజీలకు సుప్రీం కోర్టు సూచించింది. దీంతో కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

విద్యలో ప్రైవేటీకరణ, ఫీజుల దోపిడీ, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటు, నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం ఇలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నా విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు కనీసం వారి హక్కుల కోసం గళం ఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నారు. ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. విద్యార్థి సంఘం ఎన్నికల అంశం తెరమీదకు వచ్చినప్పుడల్లా పాలకవర్గాలు, ఆయా యూనివర్సిటీల యాజమాన్యాలు శాంతిభద్రతల అంశాన్ని సాకుగా చూపుతున్నాయి. శాంతిభద్రతలే సమస్యైతే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారు? ఇప్పటికైనా విశ్వవిద్యాలయాలు, కాలేజీలలో విద్యార్థి ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రజానాయకులను, సామాజికవేత్తలను దేశానికి అందించవలసిన ఆవశ్యకత ఉన్నది.

## వాహనం ఢీకొని మహిళకు తీవ్రగాయాలు



నంద్యాల :పలనాడు జ్యోతి: నంద్యాల పట్టణం గట్టాల నగర్ వద్ద ఉదయానంద ఆసుపత్రికి చెందిన వాహనం ఢీకొని ఒక మహిళకు తీవ్రగాయాలయ్యాయి. బనగానపల్లి కి చెందిన మహిళ కాన్పు కోసం ఆసుపత్రికి వెళ్ళడానికి వచ్చినట్టు సమాచారం. గట్టాల నగర్ వద్ద బంధువుల ఇంటికి వెళుతుండగా ఉదయానంద ఆసుపత్రికి చెందిన వాహనం వేగంగా వస్తూ మహిళను ఢీకొట్టడంతో కాలికి తీవ్ర గాయం అయినట్టు సమాచారం. ఈ ప్రమాదంలో వాహనం అద్దం పగిలిపోయింది. ప్రతి రోజూ ఆసుపత్రికి నర్సులను తీసుకొని వెళుతున్న వాహనం రోజు ఇదే మాదిరిగా స్పీడ్ తో వెళుతుందని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. డ్రైవర్ అతి వేగము, నిర్లక్ష్యం కారణంగా మహిళ గాయాలపాలైంది. ప్రస్తుతం ఆ మహిళకు ఉదయానంద ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నట్టు సమాచారం.

## ఆర్‌టిసి బస్సు బోల్తా



కొలిమిగుండ్ల (నంద్యాల జిల్లా) :పలనాడు జ్యోతి: ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో 14 మంది ప్రయాణికులకు గాయాలైన సంఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మలమడుగు నుండి తాడిపత్రికి 34 మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్‌టిసి బస్సు కలవటాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కనున్న పొలం గుంతలో బోల్తా పడింది. ఈ ఘటనలో 14 మందికి గాయాలయ్యాయి. నందిపాడుకు చెందిన దస్తగిరమ్మ, కలవటాలకు చెందిన లక్ష్మమ్మ, జమ్మలమడుగుకు చెందిన రామశంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న సిఐ రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌తో పాటు పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో కొలిమిగుండ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరికొందరిని మెరుగైన వైద్యం కోసం అవుకు, తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు. బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడపడంతోనే బస్సు అదుపుతప్పిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డ్రైవర్‌ను హెచ్చరించినా పట్టించుకోలేదని వారు చెబుతున్నారు.

# మనసులో మాట

## ఆమె మాట... ఇప్పుడక్కడ రాచబాట!



అనేకానేక ఉద్రిక్తతలను తట్టుకొని ఆ పనిని ఆమె సమర్థంగా పూర్తి చేశారు. ఆరు గంటల టాస్క్ అద్వితీయంగా ముగిసింది. అందరి మన్ననలనూ అందుకుంది.

అనేకానేక ఉద్రిక్తతలను తట్టుకొని ఆ పనిని ఆమె సమర్థంగా పూర్తి చేశారు. ఆరు గంటల టాస్క్ అద్వితీయంగా ముగిసింది. అందరి మన్ననలనూ అందుకుంది. అంతేకాదు, చివరకు ఆ ప్రక్రియ యావత్ రాష్ట్రానికీ ఒక నమూనాగా, అధికార యంత్రాంగం పరిభాషలో చెప్పాలంటే 'స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్' గా మారింది. కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో అసోమ్ రాష్ట్రంలో ఇదంతా జరిగింది. అలా తాను చేసిన పని, రాష్ట్రానికే నమూనా అయ్యే ఘనత సాధించింది ఒక యువతి. పైపెచ్చు ఆమె మన తెలుగమ్మాయి. ఐఎఎస్ అధికారిణి జల్లి కీర్తి పేరు అలా ఇప్పుడు అసోమ్‌లో మారుమోగుతోంది. ఆ రాష్ట్రంలోని హైలకండి జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా (మన దగ్గర జిల్లా కలెక్టర్‌నే అక్కడ అలా పిలుస్తారు) ఆమె పని చేస్తున్నారు. తెలంగాణలోని జనగామ జిల్లా తరిగొప్పులకు చెందిన ఆమె ఇప్పుడు కరోనాపై పోరులో అసోమ్‌లో కీలకపాత్రధారిణి.

ఆ సంగతులు, అక్కడ సాధించిన తాజా విజయం తాలూకు విశేషాలను 'నవ్య'తో ఆమె ప్రత్యేకంగా పంచుకున్నారు.

"కరోనా వైరస్ కరాళ నృత్యం అసోమ్‌లోని మా జిల్లాను ఆలస్యంగా తాకింది. అయితేనేం, తొలి మరణం మా వద్దే నమోదైంది. మరణించిన వ్యక్తి మా జిల్లా వాడే. కానీ, చనిపోయింది పక్క జిల్లాలోని ఆసుపత్రిలో! అక్కడే అసలు సమస్య మొదలైంది. కరోనా వ్యాప్తిని అడ్డుకొనేందుకు చనిపోయినచోటే ఖననం చేయాలని లోకల్ అధికారులు భావించారు.

ఉద్రిక్తతల మధ్యనే...

అయితే సామాజిక వర్గాల రీత్యా అతి సున్నితమైన మా జిల్లాలో పరిస్థితి మరోలా ఉంది. ఒక సామాజిక వర్గానికి చెందినవారిని ఈ కరోనా ముసుగులో చంపేస్తున్నారన్న తప్పుడు ప్రచారం ఒకటి జరుగుతోంది. పైపెచ్చు, మృతుడు సౌదీ అరేబియాలోని రేవు పట్నమైన జెడ్డా నగరానికి వెళ్ళివచ్చిన వ్యక్తి. ఆయన బంధువులంతా క్వారంటైన్‌లో ఉన్నారు. అలాంటప్పుడు మృతదేహాన్ని కూడా చూపించకుండా వేరొక జిల్లాలో అంత్యక్రియలు జరపడం ఉద్రిక్తతను మరింత పెంచే ప్రమాదం ఉంది. ఆ సంగతి గుర్తించి, నా బాధ్యతగా రాష్ట్ర మంత్రిని ఒప్పించి మరీ, మృతదేహాన్ని మా జిల్లాకు తీసుకువచ్చాను. కరోనా బాధితుడు అర్ధరాత్రి రెండు గంటలకు మరణించాడు. అతని భార్య, కొడుకు, కూతురు, అల్లుడు కూడా క్వారంటైన్‌లో ఉన్నారు. కనీసం అతని మృతదేహాన్ని చూపించాలని కోరారు. సున్నిత మానవ భావోద్వేగాలను గుర్తించి, మృతదేహాన్ని అక్కడికి అంబులెన్స్‌లో తీసుకువచ్చాం. కానీ, మృతదేహాన్ని జిల్లాకు ఎలా తెస్తారంటూ మరో వర్గం నుంచి అప్పటికే అక్కడ హల్‌చల్ ఆరంభమైంది. ఈ ఉద్రిక్తతల మధ్యనే... కేవలం కుటుంబ సభ్యులకు మాత్రం మృతదేహాన్ని, అదీ కిటికీలో నుంచి చూపించాం. ఈలోపు అంబులెన్స్ డ్రైవర్ ఇక తనవల్ల కాదంటూ వెళ్ళిపోయాడు. ఈ లోపు మరో డ్రైవర్‌ను తెచ్చాం. కాగా, మృతదేహాన్ని ఖననం చేసేందుకు మున్సిపల్ సిబ్బంది సైతం రాము, పొమ్మన్నారు. ఎలాగైతేనేం వారిని ఒప్పించి తీసుకెళ్ళాం.

అలా ఒప్పించాం!

అక్కడే మరోచిక్కు వచ్చింది. ఖననం జరగాల్సింది - మరో సామాజిక వర్గం వారు ఎక్కువగా ఉండే గ్రామంలో! అయితే, తమ గ్రామంలో ఖననం చేయడానికి వీలు లేదు పొమ్మన్నారు అక్కడి మెజారిటీ సామాజిక వర్గ ప్రజలు. ఇదంతా అర్ధరాత్రి దాటిన తరవాతే జరిగింది. ఎలాగోలా అక్కడి వారిని ఒప్పించి, చనిపోయిన వ్యక్తికి అతని మతాచారం ప్రకారం అన్ని కార్యక్రమాలనూ ఆ రాత్రే జరిపించాం. ఉదయం ఎనిమిది గంటలు అయ్యేసరికి రాష్ట్ర యంత్రాంగానికి సమాచారం ఇచ్చాం. నిజానికి మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బంది ఆ మృతదేహం ఖననానికి ముందుకు రాలేదు. అప్పటికప్పుడు వేరే వ్యక్తులతోనే ఆ పని చేయించాం. అయినప్పటికీ మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బందిని ఇంట్లోకి రానివ్వమంటూ వారి బంధువులు అడ్డుచెప్పారు. దాంతో వారికి పరీక్షలు జరిపించి, అస్సలు ఏమీ సోకలేదని నిర్ధారించడమే కాదు బంధుమిత్రులను ఒప్పించడం శక్తికి మించిన పనైంది.

అదే స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్ అయింది! ...

కరోనాపై, కరోనా సోకినవారిపై స్థానిక ప్రజల్లో ఉన్న రకరకాల అపోహలను తొలగించడం కోసం నాకుగా నేను చేపట్టిన చర్య ఇది. ఈ విషయం తెలిసిన రాష్ట్ర ఉన్నత అధికారయంత్రాంగం మమ్మల్ని ప్రశంసించింది. ఇకపై కరోనా మృతుల అంత్యక్రియల విషయంలో అసోమ్ అంతటా ఈ ప్రక్రియను అనుసరించడం మేలు అంటూ, దీన్ని స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్(ఎస్ఒపి)గా రూపొందించింది.

# ఆయుష్

## ప్రతిరోజూ కేవలం ఈ ఆకులు తింటే చాలు.. మీకు ఎప్పటికీ డయాబెటిస్ రాదు..



డయాబెటిస్ రోగుల సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. చిన్న పిల్లలు కూడా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే, మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడే ఆయుర్వేద నివారణ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

డయాబెటిస్ నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాధిగా మారింది. అనారోగ్యకరమైన జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం, అసమతుల్య ఆహారం కారణంగా చాలా మంది చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒకసారి రక్తంలో చక్కెర అదుపు తప్పితే, దానిని అదుపులో ఉంచడానికి మందులపై ఆధారపడవలసి ఉంటుంది. అయితే, సరైన ఆహారాన్ని అనుసరించడం ద్వారా, కొన్ని సహజ ఆహారాలను చేర్చడం ద్వారా చక్కెరను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అలాంటి ఒక అద్భుతమైన ఔషధ మొక్క గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

మీ రోజువారీ ఆహారంలో కరివేపాకును చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. శరీరంపై దుష్ప్రభావాలను తగ్గిస్తాయి. కరివేపాకును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెరను ఎలా నియంత్రించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

కరివేపాకు రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది..

కరివేపాకు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం అవుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. కరివేపాకులో ఉండే ఫైటోకెమికల్స్, యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెర వేగంగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇందులో ఉండే టానిన్లు, ఫ్లేవనాయిడ్లు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. కరివేపాకులోని సహజ పదార్థాలు ఇన్సులిన్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. కరివేపాకు టైప్ 2 డయాబెటిస్ రోగులకు చాలా ప్రయోజనం. గొప్ప సహజ నివారణగా ఉంటుంది.

కరివేపాకు ఎలా తీసుకోవాలి..

మీరు ప్రతి ఉదయం 5 నుండి 6 కరివేపాకులను నమలడం లేదా వాటి కషాయాలను తాగడం వల్ల, మీ రక్తంలో చక్కెర సమతుల్యంగా ఉంటుంది. మీరు డయాబెటిస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. అలాగే, ప్రతి వంటకానికి చిటికెడు కరివేపాకు వేయండి. ఇది ఆహారాన్ని మరింత రుచికరంగా చేస్తుంది. అలాగే జుట్టు నుండి పాదాల వరకు ప్రతి వ్యాధిని దూరం చేస్తుంది.

## పీరియడ్స్ లేట్‌గా వస్తున్నాయా.. అసలు కారణాలు ఇవే..

కొన్నిసార్లు మహిళలకు పీరియడ్స్ సకాలంలో రాకపోవడానికి కారణం ఏమిటో ఆలోచించారా? దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు, ప్రతి స్త్రీ దీని గురించి తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్య విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతి స్త్రీకి పీరియడ్స్ రావడం కామన్. ఈ సమయంలో నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. దీనితో పాటు మానసిక స్థితిలో కూడా మార్పు వస్తుంది. పీరియడ్స్ కారణంగా మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి, వెన్నునొప్పి లాంటి శారీరక నొప్పి రావడం సహజం. కానీ కొంతమంది నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. ఈ మాత్రలను నిరంతరం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని నిపుణులు అంటున్నారు. వాటిని తినడం వల్ల అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది. కొన్నిసార్లు, స్త్రీలకు పీరియడ్స్ సకాలంలో రావు లేదా ఆలస్యంగా వస్తాయి. అప్పుడు చాలా మంది మహిళలు భయపడతారు. ఎందుకంటే పీరియడ్స్ మహిళల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. కొన్నిసార్లు పీరియడ్స్ సకాలంలో రాకపోవడానికి, ఆలస్యం కావడానికి కారణం ఏమిటో ఆలోచించారా? దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. ప్రతి స్త్రీ దీని గురించి కొన్ని ముఖ్య విషయాలు తెలుసుకోవాలి.

పీరియడ్స్ ఆలస్యం కావడానికి కారణాలు

హార్మోన్ల అసమతుల్యత: హార్మోన్ల మార్పులు ఋతుచక్రానికి అంతరాయం కలిగించవచ్చు. దీనివల్ల ఋతుస్రావం ఆలస్యం అవుతుంది. పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (%ూజూూ%), థైరాయిడ్ రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యతలు క్రమరహిత రుతుక్రమానికి కారణమవుతాయి.

ఒత్తిడి, ఆందోళన: అధిక స్థాయి ఆందోళన హైపోథాలమిక్-పిట్యూటరీ-అడ్రినల్ అక్షాన్ని ప్రభావితం చేస్తుంది, ఇది హార్మోన్ల అసమతుల్యతకు, ఋతుస్రావం ఆలస్యంకు దారితీస్తుంది. యోగా, ధ్యానం, విశ్రాంతి పద్ధతులు ఒత్తిడి నిర్వహణలో సహాయపడతాయి.

బరువు మార్పులు: బరువు పెరగడం లేదా తగ్గడం హార్మోన్ల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది,





## సుప్పులు - చక్కిలాలు



శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.

చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి.

"తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.

"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" – చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు – చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ – జంతిక చుట్టులు – జవుటులప్పాలూ – జిల్లెడగాయలూ – వల్లంకి మడుపులూ – కల కండ బూరెలూ – కజ్జముండ్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపోళ్ళు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారపూ్పస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపోళ్ళు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది.

# అంతర్యామి

## కోడె కడితే కోటి వరాలు..



దక్షిణకాశీగా... హరిహర క్షేత్రంగా... కోడెకడితే కోటి వరాలిచ్చే ఎములాడ రాజన్నగా... రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం ప్రసిద్ధి. దక్షిణకాశీగా పేరుగాంచిన ఈ ప్రసిద్ధ శైవక్షేత్రం మహాశివరాత్రికి ముస్తాబవుతున్న సందర్భంగా ఆలయ విశేషాలివి...

పూర్వం నారద మహాముని భూలోకంలో సంచరిస్తూ పాపాలతో బాధపడుతున్న జనాలను చూసి... వారికి పాప విముక్తి కల్పించమని పరమశివున్ని వేడుకుంటాడు. స్వామి మొదట కాశీలో ఆ తరువాత చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం మీదుగా వేములవాడలో ఉద్భవించినట్లు కథనాలు ఉన్నాయి. దక్షయజ్ఞంలో బాహువులు కోల్పోయిన సూర్యుడు ఇక్కడ ధర్మగుండంలో స్నానం ఆచరించి బాహువులు పొందాడని... అందుచేత దీనిని భాస్కర క్షేత్రంగా పిలుస్తారనే మరో కథనం ప్రాచుర్యంలో వుంది. పూర్వం ఈ ప్రాంతాన్ని 'చెంబులవాటిక' అని పిలిచేవారు. అది కాలక్రమంలో వేములవాడగా మారిందట. ఈ ప్రాంతాన్ని క్రీ.శ 750 నుంచి 973 వరకు చాళుక్యరాజులు పాలించగా వారిలో మొదటి నరసింహుడికి రాజాదిత్య అనే బిరుదు ఉందని, ఆయన హయాంలో కట్టిన గుడి కనుక ఇక్కడ శ్రీస్వామివారు శ్రీరాజరాజేశ్వరుడు అయ్యారనేది మరో కథనం.

ధర్మగుండం విశిష్టత

వేములవాడ క్షేత్రంలో వున్న కోనేరును ధర్మగుండంగా పిలుస్తారు. రాజరాజనరేంద్రుడు కుష్టువ్యాధితో బాధపడుతూ ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మగుండంలో స్నానం ఆచరించడంతో వ్యాధి నయం అయినట్లు స్థలపురాణం చెబు తోంది. అందుకే దీర్ఘకాలిక చర్మవ్యాధులతో బాధపడుతున్నవారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. స్వామివారి సన్నిధిలో నిద్రచేస్తామని మొక్కుకున్న భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, తడిదుస్తులతో స్వామిని దర్శించుకుని, తలనీలాలిస్తారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటారు.

దేవతలకు నిలయం

వేములవాడలో శ్రీరాజరాజేశ్వర స్వామి వారితో పాటుగా అనుబంధంగా అనంతకోటి పద్మనాభస్వామి, శ్రీసీతారామస్వామి వారు వైష్ణవ దేవతామూర్తులు కొలువుదీరడం మరో విశేషంగా చెప్పవచ్చు. భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, నగరేశ్వర, కేదారేశ్వర, వేణు గోపాల స్వామి, మహాలక్ష్మీ, కనకదుర్గ, మామిడిపెల్లి శ్రీసీతారామచంద్రస్వామి, అగ్ర హారం శ్రీజోడాంజనేయస్వామి దేవాలయా లున్నాయి. రాజన్నను దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు.

కోడెమొక్కుల రాజన్న...

రాజన్న ఆలయంలో తరతరాలుగా విశిష్టమైన ఆచారం ఉంది. సంతానం లేని దంపతులు తమకు కొడుకు పుడితే కోడెను కట్టేస్తామని మొక్కుకుంటారు.

# సీఎం పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోంది.

## - రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం కృషి చేస్తున్నారు
## - మహిళా సంక్షేమానికి బడ్జెట్ లో పెద్దపీట వేశారు
## - 2025-26 ఆర్థిక బడ్జెట్ లో నెల్లూరు జిల్లాకు భారీ కేటాయింపులు
## - ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో నిత్యం ప్రజా సేవలో ఉంటాం

కోవూరు( పలనాడు జ్యోతి) మార్చి 3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్మిర్మాణమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌పై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసలు గుప్పించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పాలనా దక్షతను కొనియాడారు. ఈ మేరకు సోమవారం బడ్జెట్‌పై సమావేశం సందర్భంగా ఆమె అసెంబ్లీలో మాట్లాడారు 2025-26 బడ్జెప్ పై సభలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోందని, పేదలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన స్వర్ణాంధ్ర - విజన్ 2047ను సాకారం చేసే దిశగా బడ్జెట్ ఉందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, నిర్లక్ష్యంతో ఆర్థికంగా కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టిని కలిగించే విధంగా బడ్జెట్ రూపొందించినందుకు సభా ముఖంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థమవుతోందని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, జల వనరులు, రహదారుల అభివృద్ధి, పింఛన్లు, ఐటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సంక్షేమానికి ఉదారంగా కేటాయింపులు జరిపి అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను నిరూపించారన్నారు బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించడం గర్వించదగిన విషయమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తూనే, తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు కేటాయించారన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు మేలు చేసేలా అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025-26 బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీల నిర్వహణకు రూ.878 కోట్లు కేటాయించ



ద్వారా వాటి బలోపేతానికి సహకారం అందించారని కొనియాడారు. ఇక నెల్లూరు జిల్లాకు 2025-26 ఆర్థిక బడ్జెట్ లో భారీ కేటాయింపులు చేసిన కారణంగా సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు చెందిన సాగునీటి ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని గుర్తు చేశారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ కు బడ్జెట్ లో రూ.345 కోట్లు, సోమశిల జలాశయానికి రూ.266 కోట్లు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారని ప్రశంసించారు. జిల్లాకు తలమానికమైన విక్రమ సింహపురి యూనివర్సిటీకి రూ.20.53 కోట్లు కేటాయించడం కొత్త పరిశోధనలకు తోడ్పాటు అందనుండటం సంతోషం కలిగించే అంశం. అలాగే రామాయపట్నం పోర్ట్ కు రూ.100 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో 1.77 లక్షల మంది రైతులకు రూ.247 కోట్లు పంపిణీ కాబోతున్నాయని, జిల్లాలో 12 వేల మంది మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం పెంచిన విధంగా వేట నిషేధ భృతి అందజేస్తామని స్పష్టం చేశారు. అలాగే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజక వర్గం కొవడలూరు మండలం కొడవలూరులో ఉన్న కిసాన్ సెజ్ కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని, ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో తాను నిత్యం ప్రజా సేవలో ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అటవీ ఉత్పత్తులు కొనుగోలు

పలనాడు జ్యోతి: గుమ్మలక్ష్మీపురం :ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిసిసి జిల్లా మేనేజర్ యు.మహేంద్రకుమార్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన స్థానిక జిసిసి బ్రాంచ్ కార్యాలయం, బియ్యం, గ్యాస్ స్టాక్ గోదాములను ఆయన సందర్శించారు. నిత్యవసర వస్తువులు, డిఆర్ డిపోలకు కంపెనీ విధానం అమ్మకాలపై సిబ్బంది దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బంది వారికి కేటాయించిన శాండీ పాయింట్ల వద్ద చింతపండు, ఇతర అటవీ ఫలసాయాలను కొనుగోలు చేయాలని, అటవీ ఉత్పత్తులను గోదాములకు వెంటనే తరలించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మినిమం సపోర్ట్ ప్రైస్ చింతపండు కిలో రూ.36కు, అడవి తేనె కిలో రూ.300కు, నల్లజీడి కిలో రూ.35కు కరక్కాయలు రూ.20, రాగులు రూ.35, ముసిడిగ పిక్కలు రూ.100, పసుపు రూ.100, మారేడు గడ్డలు కిలో రూ.450కు ధరలు పెంచడం జరిగిందని, గిరిజన రైతులంతా సద్వినియోగం చేసుకుని అటవీ ఉత్పత్తులన్నింటిని జిసిసికి అమ్మకాలు జరపాలని కోరారు. గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన వస్తువులకు వెంటనే నగదు చెల్లింపులు జరపాలని సూచించారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లలో పార్కింగ్ వాహనాలు తొలగించండి : కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి టౌన్ : పలనాడు జ్యోతి: నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం 41, 35 వార్డుల్లో కార్పొరేటర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో వాహనాలను నెలల తరబడి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలు పిర్యాదులు వచ్చాయని అన్నారు. పరిశీలించామని వెంటనే ఆ వాహనాలు తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని



అన్నారు. అలాగే అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని అన్నారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలని అన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబి ల సాయంతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అన్నారు.

కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఈనెల 7 నుండి ఉరవకొండలో ఎపి రైతు సంఘం పాదయాత్ర

ఆత్మకూరు (అనంతపురం) : పలనాడు జ్యోతి:ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గిట్టుబాటు ధర పోస్టర్లు విడుదల చేశారు. జిల్లాలో రైతులు పండించిన మిరప, పత్తి, పప్పు సెనగ, సీడ్ జన్నల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీ నుండి 10 తేదీ వరకు ఉరవకొండ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు రైతు పాదయాత్ర నిర్వహించబడునని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో. పియాలేరు రోడ్డు వద్ద నుండి పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ హెచ్ రాయుడు మాట్లాడుతూ, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరలపై స్థిరీకరణ నిధిని ఏర్పాటు



చేయాలని, ప్రభుత్వమే మిర్చి డబ్బి రకం, కడ్డీ రకానికి క్వింటాకు 50 వేల తో సింజెంటా, ఇతర రకాల మిరపకు 25 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని, 2024-25 ఖరీఫ్ రబీలో నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించాలని, నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారాలని ప్రకటించాలని, పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా పదివేల రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, షరతులు లేకుండా క్వింటా పత్తి పదివేల తో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం మరియు జిల్లాలో పంటలు పండించి గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ఈ పాదయాత్రను చేపడుతున్నామని ఈ పాదయాత్రలో రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్, చిరంజీవి-అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు



ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ - కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!

ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా. తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్ఠంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.




# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)